ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 15, ఆగస్టు 2026 16 పేజీలు

# పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం




పకడ్బందీ ఏర్పాట్లు

జెండా పండుగకు ముస్తాబైన జిల్లాలు

జాతీయ జెండా.. జయహో భారత్!

దేశభక్తి పండుగకు వేళాయె!

అమరవీరుల స్ఫూర్తితో.. స్వాతంత్ర్య సంబరాలు

వేడుకలకు సిద్ధమైన ఉమ్మడి ఖమ్మం

అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం.. అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

భద్రాద్రిలో మంత్రి తుమ్మల.. ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి

చేయూత, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు





2వ పేజీలో...

ప్రభాతవార్త, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ముస్తాబైంది. శనివారం నిర్వహించనున్న పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. జిల్లా కేంద్రాలు మొదలుకొని మండల కేంద్రాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ జెండాలతో కళకళలాడుతున్నాయి. విద్యాసంస్థల్లోనూ విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాతంత్ర్య సంబరాలకు సిద్ధమయ్యారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించనున్న ప్రధాన వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించ నున్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ అంకిత్ ఏర్పాట్లను పరిశీలించి






సీఎస్‌లో...

## ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నీటి వనరులను పరిరక్షిస్తూ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి

అత్యుత్తమ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు









## పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం

### మొదటి పేజీ తరువాయి..

అధికారులకు పలు సూచనలు చేశారు. వేదిక, అతిథుల గ్యాలరీ, స్టాళ్లు, అలంకరణ, కూర్చునే ప్రదేశాలు, తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, పార్కింగ్, రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. అమరవీరులకు నివాళులు అర్పించడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించనున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, స్టాళ్లను ప్రదర్శించనున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా స్టాళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతో పాటు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేయనున్నారు.

**రేషన్ కార్డుల పంపిణీ**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. కొత్తగూడెం క్లబ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదిక, కూర్చునే ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం తదితర సౌకర్యాలను అధికారులు సిద్ధం చేశారు.



**ఖమ్మంలో భట్టి సందడి**

ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీసుల గౌరవ వందనం, అమరవీరులకు నివాళులు, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చేయూత, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను జిల్లా అధికారులు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేశారు.

**గ్రామగ్రామాన జెండా పండుగ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 479 గ్రామపంచాయతీలు, ఖమ్మం జిల్లాలోని 589 గ్రామపంచాయతీల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు. మున్సిపాలిటీలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీతో పాటు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోనున్నారు. సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన, జలియన్వాలాబాగ్ ఘటన, క్విట్ ఇండియా ఉద్యమం తదితర పోరాట ఘట్టాలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేడుకల్లో పాల్గొనే ముఖ్య అతిథులు పిలుపునివ్వనున్నారు. మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది

## ప్రజాదారణ చూసి ఓర్వలేకే విమర్శలు తీరు మార్చుకోకపోతే తప్పవు తిప్పలు

### కల్లూరు కాంగ్రెస్ నాయకులు

కల్లూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలకు నిరసనగా కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు మాట్లాడుతూ.. పాడి కౌశిక్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఎన్నికల సమయంలో తాను, తన భార్యాపిల్లలు అందరం కలిసి సూసైడ్ చేసుకుంటాం అని ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి, సింపతీతో ఓట్లు అడుక్కుని గెలిచిన చరిత్ర కౌశిక్ రెడ్డిది అని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించే అర్హత ఎక్కడిది అని ప్రశ్నించారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి గనుక తన తీరు మార్చుకోకపోతే.. ఖమ్మం జిల్లా శీనన్న సైన్యం మొత్తం నేరుగా హుజూరాబాద్ నియోజకవర్గానికి తరలివస్తుందని, నీ అడ్డాల్లోనే నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా అంతం చేస్తామని కాంగ్రెస్ శ్రేణులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు యాస నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, కిష్టంశెట్టి లక్ష్మీ ్మ కొండలు మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, కె.వి, బైర్ల కాంతారావు, బొప్పన శ్రీనాథ్, కుంచాల గురవయ్య, కొండూరి కిరణ్ , నోటి కృష్ణారెడ్డి, షేక్ బాజీ, షేక్ అఫ్రోజ్ , బొల్లం ఉపేందర్, నలగట్ల పుల్లయ్య మరియు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం సీఐ జితేందర్‌కు జాతీయ స్థాయి ఎంహెచ్ఏ అవార్డు

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 14 ప్రభాతవార్త:

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) ఆధ్వర్యంలోని పోర్టల్స్‌లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీసీఎస్బీ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. సమన్వయ (రిసీవ్డ్) కేటగిరీలో దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు జిల్లా టీజీసీఎస్బీ అధికారి సీఐ జితేందర్‌కు అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో టీజీసీఎస్బీ డీజీపీ శిఖా గోయల్ చేతుల మీదుగా సీఐ జితేందర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇతర రాష్ట్రాలు, కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి సమన్వయ పోర్టల్ ద్వారా అందే కేసులను వేగంగా పరిష్కరించడంలో చూపిన సమర్థతకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. జిల్లా టీజీసీఎస్బీ కు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. సీఐ జితేందర్‌ను అభినందించారు.

## నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు

నర్సింహులపేట ఆగస్టు 14 ప్రభాతవార్త మండలంలోని చింతల్‌తండా, జగ్గుతండా, రూప్లతండాలో అక్రమ నాటుసారా తయారీ స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ దాడుల్లో అక్రమంగా తయారు చేస్తున్న నాటుసారాను పోలీసులు స్వాధీనం చేసుకుని, పెద్ద మొత్తంలో బెల్లం వాష్, పానకాన్ని ధ్వంసం చేశారు. చింతల్‌తండాలో నిర్వహించిన దాడిలో బానోత్ బుల్లి (వీరన్న భార్య)ను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే సుమారు 700 లీటర్ల బెల్లం వాష్‌ను ధ్వంసం చేశారు. అదేవిధంగా రూప్లతండాలో శుక్రవారం ఉదయం నిర్వహించిన దాడుల్లో 9 లీటర్ల నాటుసారా, 500 లీటర్ల బెల్లం పానకాన్ని పోలీసులు ధ్వంసం చేశారు. ఈ ఘటనలకు సంబంధించి ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నాటుసారా తయారీ, విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## చికిత్స పొందుతున్న బాధితురాలకు ఎల్ఓసి ద్వారా ఐదు లక్షలు అందజేత

### బాధిత కుటుంబానికి అందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భర్త చేసిన హత్యయత్నంలో కాళ్లు చేతులకు తీవ్రంగా గాయపడిదుమ్ముగూడెం మండలం బైరాగులపాడు గ్రామానికి చెందిన తుర్రం మహేశ్వరి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె వైద్య ఖర్చుల కోసం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.5,00,000/ (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా శుక్రవారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారుప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ అత్యవసర వైద్య సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ భీమవరపు వెంకటరెడ్డి చింతాడి రామకృష్ణ గుండెపల్లి హనుమంతురావు కంప్యూటర్ ఆపరేటర్ మహేష్ బాధితురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 1200 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 14:



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందుగా 'ఆరోగ్య జీవనయాత్ర వాకింగ్ క్లబ్' ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం1200 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సమీప నుంచి ప్రధాన రహదారిపై సాయిబాబా దేవాలయం వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో విద్యార్థులు, యువత"భారత్ మాతా కీ జై", "వందేమాతరం" నినాదాలు చేశారు. అనంతరం చంద్రుగొండ రోడ్డు కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. వ్యాపారస్తులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నక్క అన్నారుదుమ్ముగూడెం మండల కేంద్రంలో దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బూట్లు పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయతీ సర్పంచ్ పద్దం చిన్నక్క చేతుల మీదుగా శుక్రవారం జరిగింది 6 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బూట్లను అందచేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు లంక శివ గ్రామ పెద్దలు కొత్తూరి సీతారామారావు షేక్ హుస్సేన్ అహ్మద్ ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి నర్మదా ప్రసన్న సరస్వతి చైతన్య మైకేల్ రామకృష్ణ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్ సమీక్ష

కల్లూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త

కల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో గౌరవ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐఏఎస్ అధ్యక్షతన రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ స్లాట్లు, భూభారతి–రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సదాబైనామా దరఖాస్తులు, ప్రజా ఫిర్యాదులు–ఏ టి ఆర్ లు, మీ సేవా ధ్రువపత్రాల దరఖాస్తులు తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో సమగ్రంగా సమీక్షి ంచారు. ప్రతి అంశంలో పెండింగ్‌ను తగ్గించి, నిర్ణీత గడువులో దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని, ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, తీసుకున్న చర్యల నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు. అలాగే భూభారతి–రెవెన్యూ సదస్సులు, సదాబైనామా, రిజిస్ట్రేషన్, మీ సేవా దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎటువంటి పెండింగ్ లేకుండా నిరంతరం పర్యవేక్షి ంచాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్....

**రూ 3 లక్షల విలువైన గంజాయి...**

**ఐ20 కారు రెండు ఫోన్లు స్వాధీనం..**

.. సత్తుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త



ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ కు గంజాయి తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లు లను సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామం వద్ద శుక్రవారం వాహన తనిఖీల్లో పోలీసులకు పట్టుబడ్డారు. కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ పర్యవేక్షణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై ప్రదీప్ ఈగల్ టీం పోలీస్ సిబ్బంది సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్ వెళుతున్న ఐ20 కారు తాళమడ సమీపం రాగానే పోలీసులు పట్టుకొని తనిఖీ చేశారు. కారులో 10 ప్యాకెట్లు గంజాయి, 6 కేజీల 360 గ్రాములు బరువు గల గంజాయి మార్కెట్ విలువ ప్రకారం 3 లక్షల12 వేల,500 రూపాయలు విలువగల గంజాయిని ఐ20 కారును స్మగ్లర్లు వద్ద నుంచి రెండు సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారులో అక్రమంగా హైదరాబాద్ తరలిస్తున్న కారు డ్రైవర్ కామేష్ మారి, కారా రాజేందర్ అను ఒడిశా రాష్ట్రానికి చెందిన స్మగ్లర్లు గంజాయి తరలిస్తున్నారు. ఇట్టి వారిపై ఎన్ డి పి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టంలో భాగంగా ఎవరైనా వ్యక్తులు గంజాయి కొన్నా కానీ, అమ్మిన కాని, గంజాయి పీల్చిన కానీ, వారిపై పిడి కేసులు నమోదు చేయనున్నట్లు ఇట్టి సమాచారం పోలీసు వారికి అందిస్తే తగిన రివార్డు ఇవ్వటమే కాకుండా వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తుమ్మలపల్లి శ్రీహరి పత్రికలకు తెలిపారు.

# చైన్ స్నాచింగ్ కేసులను చేదించిన పోలీస్ యంత్రాంగం

**8 మంది నిందితుల అరెస్ట్**

**రూ.26లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:



భద్రాద్రి జిల్లాలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసులను పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట, దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన వరుస చోరీ కేసులపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ కేసులకు సంబంధించి మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి సుమారు 150 గ్రాముల బరువున్న 6 బంగారు గొలుసులను, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు మొత్తం విలువ సుమారు రూ.26 లక్షలు ఉంటుందని తెలిపారు. ప్రధాన నిందితుడు సున్నం నాగేంద్రబాబు అలియాస్ నాగేంద్ర తన సహచరులతో కలిసి రాత్రి వేళల్లో ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడేవాడని దర్యాప్తులో వెల్లడైంది. మహిళల మెడలోని బంగారు గొలుసులను ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో కట్ చేసి క్షణాల్లో అపహరించి, ద్విచక్ర వాహనాలపై అక్కడి నుంచి పరారయ్యేవారు. కొన్ని సందర్భాల్లో ముందుగానే ద్విచక్ర వాహనాలను చోరీ చేసి, వాటిని తదుపరి నేరాలకు ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను నిందితులు తమ వద్ద ఉంచుకోకుండా, ముఠాకు సహకరిస్తున్న మహిళల వద్ద దాచిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. ఈ ముఠాలో ప్రధాన నిందితుడైన సున్నం నాగేంద్రబాబు అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఇతనిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 83 దొంగతనం కేసులు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇతనితో పాటు వల్లూరి శాంతరాజు అలియాస్ రాజు, ఉకే భద్రం అలియాస్ వీరభద్రం, బెత్తి కార్తిక్, ఊర లింగయ్య, బెత్తి ఆదిలక్ష్మి, కల్లూరి లావణ్య, అల్లం సారమ్మ అలియాస్ సర్లమ్మలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో వల్లూరి శాంతరాజుపై 11 దొంగతనం కేసులు, ఊర లింగయ్యపై 12 దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ కేసుల్లో మరో నిందితుడైన ఎపికి చెందిన తమ్మిశెట్టి బాలవీరస్వామి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఇతను అంతర్రాష్ట్ర నేరస్తుడిగా గుర్తించామని, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. దర్యాప్తులో భాగంగా పార్కలగండి, దమ్మపేట పరిధిలో వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని బంగారు నానుతాడు చోరీ చేసినట్లు, బూర్గంపాడు పరిధిలో ద్విచక్ర వాహనం చోరీ చేసినట్లు, పాల్వంచ రూరల్ పరిధిలో మరో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం చోరీ చేసిన వాహనాలను ఉపయోగించి బూర్గంపాడు, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ ప్రాంతాల్లో మహిళల మెడలోని బంగారు గొలుసులను చోరీ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాయిగూడెం కేసులో ప్రధాన నిందితుడి వద్ద నుంచి 24 గ్రాముల బంగారు చైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఇతర కేసుల్లో చోరీ చేసిన బంగారు ఆభరణాలను నిందితుల సహకారంతో వివిధ ప్రాంతాల్లో దాచిపెట్టినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వరుస చైన్ స్నాచింగ్ కేసులను సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో ప్రత్యేక నిఘా కొన సాగుతుందని, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఎస్పీ తెలిపారు. ఈ కేసుల ఛేదనలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎసఐలు రాజేశ్ కుమార్, యయాతి రాజు, బాలస్వామినాథం, దేవ్ సింగ్, హెచ్‌సీ ప్రసాద్, పీసీలు వెంకట్, ధర్మారావు, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, బాలకృష్ణ, నరసింహారావు, డబ్ల్యూపీసీ మోనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్లజాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, ప్రాథమిక పాఠశాలలో సర్వే చేయగా పలు సమ స్యలు జిల్లా నాయకత్వం దృష్టికి రావడం జరిగిందని ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షులు మెరుగు సత్యనారాయణ,కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్,రైతు సంఘం జిల్లా వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ,సిఐటియు మండల కార్యదర్శి బాదా వత్ శ్రీను శుక్రవారం తెలిపా రు.ఈ పాఠశాలల్లో వాటర్ ట్యాంకు లేక సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతు న్నారని తెలిపారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మూత్రశాలలు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. హైస్కూల్ లో ముగ్గురు టీచర్ లేక తరగతులు సక్రమంగా నిర్వహించలేకపోతున్నరని హైస్కూల్లో స్టేజి పైన స్లాబ్ ఏర్పాటు చేయాలని కోరారు.సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.లేని పక్షంలో రాబోయే రోజులలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి, రాయల సత్యనారాయణ, అడప ఉపేందర్,వీరస్వామి, నరేష్ తదితరులు పాల్గొ న్నారు.

# నేరాలు-దారుణాలు

## గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు



చర్ల,ఆగస్టు14, ( ప్రభాతవార్త )

చర్ల మండలంలోని గోదావరి ( వీరాపురం )గోదావరిలో గుర్తు తెలియని మృతదేహాన్ని కూలీలు శుక్రవారం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.విషయం తెలుసుకున్న సిఐ రాజువర్మ ఎస్ఐ నర్సిరెడ్డి లు సంఘనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.ఇటీవల వచ్చిన గోదావరి వరదకు కొట్టుకొట్టిందా అనుమానం ఉందని బాడీ గుర్తుపట్టకుండా ఉందని ఫార్మల్ ప్యాంట్ దరించి ఉందని ఒంటిమీద చొక్కా కూడా లేదని సిఐ రాజువర్మ అన్నారు.మృతదేహ గుర్తింపు కోసం గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్నీ పోలీస్ స్టేషన్లకు సమాచార నిమిత్తం తెలియపరచడం జరిగిందని అన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో హర్గర్ తిరంగా ర్యాలీ



టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు శంభు నాయక్ ఆధ్వర్యంలో హర్గర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు ఈ ర్యాలీలో జూనియర్ కాలేజ్ విద్యార్థులు హై స్కూల్ విద్యార్థులు మండలంలోని జిల్లా నాయకులు మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని భారత దేశ స్వతంత్ర దినోత్సవ ఆగస్టు 15 రోజున రావడంతో ఎంతో ఆనందదాయకంగా ఈ అర్ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తేజావత్ శంభు నాయక్ నియోజకవర్గం బోడ పునియా నాయక్ జిల్లా నాయకులు ధరావత్ బాలాజీ నాయక్ హాతి రామ్ నాయక్ చిక్క వెంకటేశ్వర్లు ధరావత్ సింగ్ రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

## ముచ్చర్ల నర్సరీని పరిశీలించిన సర్పంచ్ లూసీ

కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నర్సరీని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నర్సరీ నిర్వహ ణ, మొక్కల పెంపకం, మొక్కలకు అందిస్తున్న నీటి ప్రక్రియ, సిబ్బంది పనితీరు, మొక్కల పెరుగుద ల, సంరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం పల్లె దవాఖానాను కూడా సందర్శించారు.పంచాయతీ కార్యాలయం పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కల నివారణకు గడ్డి మందును స్ప్రే చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# ఐటీడీఏలో స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

**భద్రాచలం, ఆగస్టు 14(ప్రభాతవార్త):** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. అతిథుల స్వాగతం నుంచి కార్యక్రమం ముగిసే వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అతిథులు, అధికారులు, విద్యార్థులకు ప్రత్యేక సీటింగ్, వేదిక అలంకరణ, మంచినీటి సౌకర్యం



కల్పించినట్లు తెలిపారు. పత్రికా విలేకరులకు ప్రత్యేక సీటింగ్‌తో పాటు ఐటీడీఏ సంక్షేమ పథకాల అమలును ప్రతిబింబించే ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. వివిధ పాఠశాలల నుంచి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు పీవో బి.రాహుల్ వెల్లడించారు.

## ఏజెన్సీ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**భద్రాచలం, ఆగస్టు 14(ప్రభాతవార్త):**



ఏజెన్సీ ప్రాంత ప్రజలకు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గిరిజన కుటుంబాలు, ఐటీడీఏ అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, గిరిజన ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆనందోత్సాహాలతో పాల్గొనాలని ఆయన కోరారు. దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటేలా ప్రతి ఒక్కరూ వేడుకల్లో భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ.. అందరికీ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కోయ భాషలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ ఆహ్వాన పత్రికలు

**భద్రాచలం, ఆగస్టు 14(ప్రభాతవార్త):**



గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, భాషను పరిరక్షించే లక్ష్యంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను కోయ భాషలో తెలుగు లిపితో ముద్రించి పంపిణీ చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. రాష్ట్ర మంత్రులు, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్లు, ఐటీడీఏ ఏజెన్సీ పరిధిలోని శాసనసభ్యులు, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులకు ఈ ఆహ్వాన పత్రికలను అందించినట్లు పేర్కొన్నారు. కోయ భాషకు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించి పోకుండా కాపాడటం, నేటి యువతకు భాషా సంస్కృతిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాహుల్ తెలిపారు.

## అట్టహాసంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త ఆగస్టు 14:**



భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం నేత్ర పర్వంగా, అట్టహాసంగా జరిగింది. వరుస సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. శుక్రవారం ఆలయ పండితులు వైదిక సంప్రదాయ పద్ధతిలో మిథిలా స్టేడియంలో కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మూలవిరాట్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులకు అంగరంగ వైభోగంగా అలంకరించి సీతారామచంద్రస్వామి వారి దివ్య కల్యాణాన్ని కన్నులపండువగా జరిపించారు. వేదమంత్రాల ఘోష, మంగళ వాయిద్యాల నడుమ "జై శ్రీరామ్" నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కల్యాణ ఘట్టంలో పాల్గొన్న భక్తులు ఆ దివ్యదంపతుల ఆశీర్వాదాలు పొందారు. కల్యాణానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, కల్యాణ లడ్డూలు, పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆలయ అధికారులు, సిబ్బంది భద్రతతో పాటు అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అధికారులు, వైదిక సిబ్బంది, ఆలయ పెద్దలు పాల్గొన్నారు. భక్తులు సీతారామచంద్రస్వామి వారి నిజ కల్యాణాన్ని దర్శించి తమ జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని మనసారా ప్రార్థించారు.

# అడుగడుగునా గుంతలు.. వాహనదారులకు నరకయాతన

**మొరంపల్లి బంజర-బూర్గంపహాడ్-సారపాక రహదారిపై సోషల్ మీడియాలో ఆవేదన**

**శాశ్వత నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి వాహనదారుల విజ్ఞప్తి**

**బూర్గంపహాడ్, ప్రభాత వార్త:** బూర్గంపహాడ్ మండలంలోని మొరంపల్లి బంజర నుంచి బూర్గంపహాడ్ మీదుగా సారపాక వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడుగడుగునా ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న రహదారి కారణంగా ఈ మార్గంలో ప్రయాణం నరకయాతనగా మారిందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి దుస్థితిపై ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఈ రహదారి మీదుగా నిత్యం ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, సరుకు రవాణా వాహనాలతో పాటు ప్రజా రవాణా వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రహదారి పలుచోట్ల పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు



ఏర్పడటంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. వర్షం కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాటి లోతు తెలియక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం కూడా ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న ఆవేదన**

రహదారి దుస్థితిపై పలువురు వాహనదారులు, స్థానికులు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రహదారి పరిస్థితిని చూపించే ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. "అడుగడుగునా గుంతలు.. ఆదమరిస్తే అంతే.. ఈ రహదారికి శాశ్వత నిర్మాణం ఎప్పుడు?" అంటూ ప్రశ్నిస్తున్నారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చడం, మొరం పోయడం వంటి పనులతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని వాహనదారులు అంటున్నారు. నాణ్యత ప్రమాణాలతో రహదారిని పూర్తిస్థాయిలో పునర్నిర్మించి, భవిష్యత్తులో మళ్లీ ఇదే పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**అధికారులు స్పందించి.. శాశ్వత పరిష్కారం చూపాలి**

ప్రజల నిత్య రాకపోకలకు కీలకంగా ఉన్న ఈ రహదారిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి మొత్తం పరిస్థితిని సాంకేతికంగా పరిశీలించి, అవసరమైన నిధులు కేటాయించి, నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సమస్యలను సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న వాహనదారుల విజ్ఞప్తిపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. మొరంపల్లి బంజర-బూర్గంపహాడ్-సారపాక రహదారికి తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపి ప్రజల నరకయాతనకు ముగింపు పలకాలని వాహనదారులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు గిరిజన విద్యార్థుల పరేడ్ కవాతు

**పీవోకు గౌరవ వందనం**

**అడుగులో అడుగు కలిపిన విద్యార్థులు**

**80 మంది విద్యార్థులతో ఐటీడీఏలో మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్**

**స్వాతంత్ర్య వేడుకలకు గిరిజన విద్యార్థుల పరేడ్ కవాతు**

**భద్రాచలం, ఆగస్టు 14(ప్రభాతవార్త):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఐటీడీఏలోని గిరిజన విద్యార్థులు సన్నద్ధమయ్యారు. ఈనెల 15న ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన 80 మంది



విద్యార్థినీ, విద్యార్థులతో శుక్రవారం మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్ నిర్వహించారు

**పీవోకు గౌరవ వందనంపై ప్రత్యేక శిక్షణ**

ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాల మేరకు నిర్వహించిన రిహార్సల్‌ను డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన పరిశీలించారు. మార్చ్‌ఫాస్ట్‌లో అడుగుల సమన్వయం, క్రమశిక్షణ, వివిధ విన్యాసాలతో పాటు ఐటీడీఏ పీవోకు గౌరవ వందనం సమర్పించే విధానంపై విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. అధికారుల సమక్షంలో విద్యార్థులతో పలురకాల కవాతు విన్యాసాలను చేయించారు.

**వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు**

ఎన్‌సీసీ శిక్షకులు నాగులు, తారాచంద్ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పీవీటీజీ అధికారి గన్యానాయక్, పీటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరునాయక్, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, ఏపీవో పవర్ వేణు, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, స్కౌట్ మాస్టర్ చలపతిరావు, ఎన్‌సీసీ సిబ్బంది, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ ఆస్పత్రిలో అవయువదాన దినోత్సవం

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 14 ప్రభాతవార్త:



ప్రపంచ అవయువదానం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గవర్నమెంట్ హాస్పిటల్ లో రక్తదానం శిబిరం ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరి రాజేందర్ మాట్లాడుతూ... మనిషి చనిపోయిన కూడా అవయువదానం తో బ్రతికి ఉన్న వాళ్లలో జీవించే ఉంటాడన్న న్నారు. అవయువదానంపై ప్రజలు అవగాహనా పెచ్చుకోవాలన్నారు... రక్త దాన శిబిరన్ని ప్రారంభిచారు.. న్యాయవాదుల సన్నఘ స్పోర్ట్స్, జాయింట్ సెక్రటరీలు, కోర్ట్ సిబంది రక్తదానం చేసారు. జిల్లా న్యాయవాదుల సన్నఘ అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముదల్కర్, కార్యవర్గ సభ్యులు గడదాసు నాగరాజు, బానోత్ దేవదాస్, న్యాయవాదులు పప్పుల ప్రసాద్,సుధాకర్ వేల్పుల,కె. నవీన్, రాథోడ్ పాల్గొన్నారు.

## మండల ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలి

**ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి మండల స్థాయిలో ప్రజావాణి**

**ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి**

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగష్టు 14 ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, జిల్లా ప్రజావాణి సూపరింటెండెంట్ రంగు రమేష్‌తో కలిసి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి ఆపరేటర్లకు ప్రజావాణి నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి అన్ని మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో మండల ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లోనే ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చు ఆదా అవుతుందన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని, పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లా ప్రజావాణి సూపరింటెండెంట్ రంగు రమేష్ మాట్లాడుతూ... మండల ప్రజావాణికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని సక్రమంగా నమోదు చేసి, సంబంధిత అధికారులకు వెంటనే చేరవేయాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అనంతరం మండల స్థాయి ఆపరేటర్లకు ఫిర్యాదుల నమోదు, సంబంధిత శాఖలకు పంపడం, పరిష్కార ప్రక్రియ, ఆన్‌లైన్‌లో పురోగతి నమోదు తదితర అంశాలపై శిక్షణ అందించారు.

# పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 14 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, ఆర్గనైజింగ్ కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారం, సమన్వయం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ ఆకాంక్షి ంచారు. పోలీసు శాఖలో పరస్పర సహకారం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ విధి నిర్వహణలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కృషికి జిల్లా పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఎస్. రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ ఏడుల్ల బయ్యారం, ఉపాధ్యక్షులుగా కృష్ణారావు, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్; పఠాన్ నాగుల్మీరా ఖాన్, ఎస్ఐ కొమరారం. కార్యదర్శిగా ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ: బి. శంకర్, పీసీ కొత్తగూడెం 1టౌన్ పోలీస్ స్టేషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ: కె. వీరేష్ కుమార్, పీసీ డిఏఆర్ భద్రాద్రి కొత్తగూడెం, కోశాధికారి: ఎం.డి. రఫీ, హెడ్ కానిస్టేబుల్ కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, అదేవిధంగా నూతన కార్యవర్గ సభ్యులుగా భద్రాచలం పిసి బి. రవీందర్ , కొత్తగూడెం త్రీ టౌన్ పిసి వై. చిరంజీవి, దమ్మపేట పిసి ఎ. శ్రీరామకృష్ణారెడ్డి, ఏఎస్పై లక్ష్మీ మ్రదేవిపల్లి కె. కస్తూరి, ఏఆర్పిసి బి. కృష్ణయ్య, ఏఆర్పిసి ఎం. చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖర్గేపై వివక్షకు నిరసనగా కాంగ్రెస్ భారీ ర్యాలీ

**బీజేపీ మతోన్మాద శక్తులకు ప్రజలే గుణపాఠం చెబుతారు:**

**తోట దేవి ప్రస మోదీ ప్రభుత్వం పతనం తప్పదు:**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

కొత్తగూడెం, ఆగష్టు 14 ప్రభాతవార్త:




కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ఉత్తరాఖండ్‌లో జరిగిన అవమానకర ఘటనకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ నిరసన ర్యాలీ, సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత కొత్తగూడెం పాత బస్టాండ్ సెంటర్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి సూపర్‌బజార్ మీదుగా రైల్వేస్టేషన్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టి బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ.. ఖర్గేపై జరిగిన వివక్ష, అవమానం ఒక్క వ్యక్తిపై జరిగిన ఘటనగా చూడలేమ న్నారు. ఇది దేశంలోని దళితులు, బహుజనులు, పేదలు, బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సి న బీజేపీ నాయకులు కుల దురహంకారం, అంటరానితనం వంటి భావజాలాన్ని ప్రోత్సహిస్తూ సమాజాన్ని వెనక్కి నడిపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. "బీజేపీ మతోన్మాద శక్తులకు త్వరలోనే దేశ ప్రజలు గోరి కట్టి, ఆ గోరిలో మిమ్మల్ని కుళ్లబెట్టడం ఖాయం" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, మతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తూ, దళిత, బడుగు, బలహీన వర్గాల నాయకులపై వివక్షకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, జై సంవిధాన్ బచావో రాష్ట్ర నాయకులు ఏనుగుల అర్జున్‌రావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితాకుమారి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వై.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మంద హనుమంతు, ప్రధాన కార్యదర్శులు ఎం.పెద్ద బాబు, నాగార్జున, రాజేంద్రప్రసాద్, కోశాధికారి కొద్దుమూరి శ్రీనివాసరావు, యాదవ్, భువన సుందర్‌రెడ్డి, నర్రా అజయ్‌కుమార్, జేమ్స్ సునీల్, పూనెం శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిమాండ్ల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం లేకుంటే సమ్మె

**ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

కొత్తగూడెం, ఆగష్టు 14 ప్రభాతవార్త:




సింగరేణి కార్మికుల 31 డిమాండ్లను పరిష్కరించడంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో గురువారం జరిగిన ఆర్ ఎల్ సి చర్చల్లో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ నెల 21న చర్చలు విఫలమైతే ఫెయిల్యూర్ రిపోర్ట్ తీసుకొని,అనంతరం అన్ని కార్మిక సంఘాల సహకారంతో సమ్మెకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు.మెడికల్ బోర్డును ప్రతి నెల మూడో వారంలో నిర్వహించాలని, కారుణ్య నియామకాలు, మెడికల్ ఇన్‌వాలిడేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మెడికల్ అటెండెన్స్ నిబంధనలను మార్చి కార్మికులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2016-17 బ్యాచ్ జేఎంఈటీల ప్రమోషన్ సమస్యను పరిష్కరించి, ఖాళీల ఆధారంగా బీ గ్రేడ్ ప్రమోషన్లు కల్పిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు తెలిపారు.మారుపేర్ల సమస్య పరిష్కరించాలి. మారుపేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ కోరారు.ముఖ్యమంత్రి హామీ మేరకు ఏర్పాటు చేసిన ఏడుగురు సభ్యుల కమిటీ ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధిత కార్మికుల ఉద్యమానికి ఏఐటీయూసీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.సింగరేణికి ప్రభుత్వం నుంచి రావాల్సి న 54 వేల కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సొంత ఇంటి పథకాన్ని అమలు చేయడంతో పాటు హెచ్‌ఆర్‌ఏను 8 శాతానికి పెంచాలని కోరారు. కట్ చేసిన ఇంక్రిమెంట్ల సమస్యను పరిష్కరించాలని, పెండింగ్ విజిలెన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. సింగరేణిలో అన్ని విభాగాలను అవుట్‌సోర్సింగ్‌కు అప్పగించకుండా సింగరేణి యాజమాన్యమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. 'ఎన్ మైనస్' విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.పెర్క్స్ ఐటీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి పెర్క్స్‌పై విధిస్తున్న ఐటీ భారంపై సింగరేణి యాజమాన్యం స్వతంత్రంగా నిర్ణయం తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని వారు అన్నారు. 31 డిమాండ్లలో కీలకమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలినీ. ఈ నెల 21 తర్వాత కూడా పరిష్కారం లభించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని సమ్మెకు వెళ్తాం" అని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శిలు రమణమూర్తి,జక్కుల గట్టయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్,సహాయ కార్యదర్శి రాము,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ దివాకర

బోనకల్, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రర్యాటక ప్రాంతాల





అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం బి+1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, బోనకల్ తహసీల్దారు సుధాకర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

### భూముల కోల్పోయిన రైతులకు పరిహారం

# ఇవ్వకుండా నీళ్లు రాని కాలువకు నిధులు

బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాయన్నపేట ఆళ్ళపాడు గ్రామ రైతులు జాలిముడి కాలువ కోసం భూములు కోల్పోయారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా ఒక్క ఎకరాకు కూడా నీళ్లు రాని కాలువకోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని జడ్పీ మాజీ ఛైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధ్యిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ లింగాల. కమల్ రాజు ఆరోపించారు. గత 14 సంవత్సరాలుగా నష్ట పరిహారం రాని రైతులు కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు అని అన్నారు కోర్టు తీర్పు రైతులకు పరిహారం చెల్లించాలని చెప్పినా



అధికారులు పట్టించుకోలేదు అని అన్నారు. రైతులకు పరిహారం ఇవ్వని పక్షంలో కోర్టు ధిక్కరణ కింద కేసు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అలాగే నీళ్ల రాని కాలువకు కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు. నాగేశ్వరరావు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగా. రవికుమార్ మాజీ సర్పంచ్ వల్లెబోయిన. కొండల్ రావు మండల పార్టీ నాయకులు పారా. ప్రసాద్ వేమూరి. ప్రసాద్ గద్దల వెంకటేశ్వర్లు మోదుగుల. నాగేశ్వరరావు ఇటిక్యాల. శ్రీనివాస రావు ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ తెల్లబోయన. నాగేశ్వరరావు కాకాని శ్రీనివాస రావు యంగల. కనకయ్య బందం. నాగేశ్వరరావు యనమద్ది శ్రీనివాస రావు ఉద్దండు అప్పారావు నాగేశ్వరరావు వెంకయ్య నరేష్ పాల్గొన్నారు.

---

## అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడొద్దు : కలెక్టర్

మధిర ఆగస్టు 14 ప్రభాతవార్త

కోట్లాది రూపాయలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో ప్రమాణాలు విషయంలో ఎటువంటి రాజు పడవద్దు అని కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులన ఆదేశించారు. శుక్రవారం మధిర పట్టణంలో పర్యటించారు. పట్టణంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు వైరా నది కి ఇరువైపులా నిర్మాణం చేపడుతున్న రిటైనింగ్ వాల్ పనులను స్వయంగా పరిశీలించి అధికా రులను పురోగతిపై వివరణ అడిగి తెలుసుకున్నారు. తొలుత పట్టణంలోని వ్యవసాయ పరిశోధనా సంస్థ కు వెళ్లి నూతన వంగడాల రూపకల్పనలో శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని స్వయంగా పరిశీలించి శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన నూతన వంగడాలను విస్తృత ప్రచారం కల్పించాలని రైతులకు శాస్త్రవేత్తలు అవసరమైన సూచనలు సలహాలను అందిస్తూ ఉత్పాకథ పెంచేలా తోడ్పాటుఅందించాలని కోరారు. అనంతరం మధిర చెరువు సమీపంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. మధిర పట్టణంలో చేపడుతున్న అభి వృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవం తంగా పూర్తి చేసి ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలఅధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసిన పనులు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగా లని అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు, మురుగునీటిసమస్యకుశాశ్వతపరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పనులను దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం పనులు కొనసాగుతున్న ప్రాంతాలలో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వైరా నదికి ఇరువైపుల నిర్మాణం



చేపడుతు న్నరిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, ఇసుక, కంకర, ఇనుము తదితర సామగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, ఏదైనా సాంకేతిక సమస్య తెలిస్తే పరిష్కరించడంతోపాటు సరిత గతిన పనులు పూర్తయ్యేలా ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికా రుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీజ మధిర తహసీల్దారు రాళ్ల బండి రాంబాబు, అధికారులు, ఇంజినీర్లు, పాల్గొన్నారు.

---




## పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణలో వృద్ధాప్య పెన్షన్లను చేర్చాలి



ముదిగొండ ప్రభాతవార్త

ముదిగొండ మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో వృద్ధాప్య పెన్షన్ల దరఖాస్తులను కూడా స్వీకరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ రవికుమార్‌తో పాటు మండల పరిషత్ సిబ్బందికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వచేపల్లి లక్ష్మ రెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పోట్ల వెంకట ప్రసాద్, బంక మల్లయ్య, మలోజీ గోవిందు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి వివో కార్యాలయం



చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 14

మహిళా స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేసేందుకు పల్లెల్లో వివో కార్యాలయాలు నిర్మించడం జరుగుతుందని సర్పంచ్ షేక్ రహమతుల్లా పేర్కొన్నారు మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో మహిళా సంఘాల కార్యాలయానికి శుక్రవారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మహిళా సంఘాలు పూర్తిస్థాయిలో అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించుకునేందుకు గ్రామ సమైక్య భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు గ్రామీణ మహిళలు ఆర్థిక స్వాలాభం సాధించేందుకు మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం చేసేందుకు ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు గ్రామ అభివృద్ధితోపాటు మహిళలు ఆర్థిక సాధికారతను సాధించేందుకు పంచాయతీ తరపున పూర్తి సహకరము అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజు ఏఈ రఘు మాజీ సర్పంచ్ షేక్ సిలార్ సాహెబ్ బోయ శ్రీను రేఖ వెంకటేశ్వర్లు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

### ఊట్కూరు పాఠశాలలో మంచినీటి బోరుకు మరమ్మతులు

కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:

ఽ ఊట్కూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంచినీటి బోరుకు శుక్రవారం సర్పంచ్ ఈసం హనుమంతరావు ఆధ్వర్యంలో మరమ్మతు పనులు నిర్వహించారు. విద్యార్థులు ఇబ్బందులు తొలగిపోయాయి. బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ గామ పెద్దలు షేక్ సలీం చూపిన ప్రత్యేక శ్రద్ధ, సర్పంచ్ కృషికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జర్పుల బన్సీలాల్, పంచాయతీ సిబ్బంది పోలేపల్లి వెంకటేశ్వర్లు, బడేమియా తదితరులు పాల్గొన్నారు.

వార్త



# నేర నియంత్రణలో రాజీ ఉండదు..

**పెండింగ్ కేసులు, సైబర్ నేరాల దర్యాప్తు ముమ్మరం...**

**మహిళలు-చిన్నారుల భద్రతకు ప్రాధాన్య నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 14 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయం నుంచి వర్చువల్‌గా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులతో జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిపై సమీక్షి ంచారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భరోసా కేంద్రం, షీటీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి హాట్‌స్పాట్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ 2.0 లో పెండింగ్ వివరాలను సకాలంలో నమోదు చేయడంతో పాటు నాట్ గ్రిడ్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు. రౌడీ షీట్లు, మిస్సింగ్ కేసులు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. డయల్ 100కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు సహాయం అందించాలని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# హల్ద్వాని ఘటన ప్రజాస్వామ్య విరుద్ధం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**



ఖమ్మం ఆగస్టు 14, ప్రభాతవార్త:

ఏఐసీసీ ఆదేశాల మేరకు టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు హల్ద్వానీలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పై జరిగిన అవమానకర చర్యను ఖండిస్తూ, ఆయనకు సంఘీభావంగా శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ సత్యాగ్రహం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో మాజీ శాసనసభ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా మహిళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, మాజీ డిప్యూటీ మేయర్ ముక్తార్ జోహారా, మాజీ కార్పొరేటర్లు కమర్తపు మురళి ,కన్నం వైష్ణవి ప్రసన్న, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సాయిబాబు మరియు శ్రేణులతో కలిసి యాత్ర జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ప్రారంభమై జెడ్పీ సెంటర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నిరసనగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ రంగా జనార్ధన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్, ముక్తార్, కొట్టె రాజశేఖర్, పల్లపాటి కృష్ణ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కోసూరి ప్రసాద్, ఏలూరి శ్రీనివాస్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, బాణాల లక్ష్మణ్, నాయకులు గడ్డం వెంకటయ్య, కిలారు వెంకటరమణ, నాళం సతీష్, ఫరీద్ ఖాద్రి, దామా స్వరూప, లక్ష్మీ, సుగుణ, ప్రతిభారెడ్డి, నీలవేణి పీసీసీ, డిసిసి నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐఎన్‌టియుసి, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, కిసాన్ సెల్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెడ్ ఆఫీస్ భవనాలపై 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్...

**ప్రారంభించిన సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి**



కొత్తగూడెం, ఆగష్టు 14 ప్రభాతవార్త

కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సంస్థకు సంబంధించిన భవనాలపై ఏర్పాటు చేసిన 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ లను సింగరేణి సంస్థ ఛైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి శుక్రవారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించి గ్రిడ్ కు అనుసంధానం చేశారు. ఈ సంధర్భముగా ఛైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ... సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉంది. కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోంది అని, సింగరేణి సంస్థ పర్యావరణహిత చర్యగా బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో పాటు సింగరేణి వ్యాప్తముగా ఖాళీగా ఉన్న అన్ని ప్రదేశాల్లో ఇప్పటివరకు 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్నాం అని, భారత ప్రభుత్వ మరియు తెలంగాణా ప్రభుత్వ ఆదేశాలమేరకు దేశ మరియు రాష్ట్ర ఇంధన అవసరాలకు అనుగుణముగా మరిన్ని సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సింగరేణి సంస్థలోని భవనాలపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకుంటున్నామని, అందులో భాగంగా ఈ రోజు కార్పొరేట్ పరిధిలోని సింగరేణి సంస్థకు సంబంధించిన భవనాలపై ఏర్పాటు చేసుకున్న 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్లను ప్రారంభించుకోవటం చాలా సంతోషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ !! ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ!!ఎం) ఎం. తిరుమలరావు, జిఎం (కోఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, జిఎం (సిపి!!పి)ఎ. మనోహర్, జిఎం (ఈ!!ఎం) వర్క్ షాప్ !! ఎనర్జీ మేనేజ్‌మెంట్) శ్రీ కె. శ్రీనివాసులు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరమ పవిత్రం.. శ్రావణ మాసం



ఏన్కూరు, ప్రభాతవార్త

హిందూ సనాతన ధర్మంలో శ్రావణ మాసానికి విశిష్టమైన స్థానం ఉంది. తెలుగు పంచాంగం ప్రకారం..ఈ ఏడాది శ్రావణమాసం ఆగస్టు 13వ తేదీ నుంచి ప్రారంభమై..సెప్టెంబర్ 11 వరకు కొనసాగుతుంది. ఈ మాసంలో శివారాధ న తోపాటు అమ్మవారి పూజలు.. మంగళ గౌరీ వ్రతాలు.. వరలక్ష్మీ వ్రతాలు.. నాగదేవత ఆరాధనకు ప్రత్యేక ప్రాధాన్యము ఉంది.దీంతో మండలంలోని గ్రామాలలోని ఆలయాలలో పూజలు ప్రారంభమైనాయి.

శ్రావణమాసంలోని ప్రతి సోమవారం శివుడికి అత్యంత ప్రీతికరమైనదిగా భక్తులు భావిస్తున్నారు. భక్తులు ఉపవాసాలు ఉండి శివాల యాలకు వెళ్లి శివలింగానికి అభిషేకాలు.. బిల్వపత్రాలతో అర్చనలు నిర్వహిస్తారు. పాలు.. పెరుగు.. నెయ్యి.. తేనె.. చెక్కరతో పంచామృతాభిషేకం చేయడం ఆనవాయితీగా వస్తుంది.

**మంగళ గౌరీ వ్రతాలకు ప్రత్యేకం..**

శ్రావణమాసంలోని ప్రతి మంగళవారం.. మంగళ గౌరీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ముత్తైదువు లు..నూతన వధువులు కుటుంబ సౌభాగ్యం..భర్త..పిల్లల క్షేమం కోసం గౌరీ దేవిని పూజిస్తారు. పెళ్లి కాని యువతు లు..మంచి వరుడు లభించాలని గౌరీ దేవిని ప్రార్థించడం సంప్రదాయంగా వస్తుంది.

**నాగ పంచమి.. గరుడ పంచమి..శ్రావణమాసంలో**

**నాగ చవితి.. నాగ పంచమి..**

గరుడ పంచమి.. పర్వదినాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.నాగదేవ తకు పూజలు నిర్వహించి..పుట్టలో పాలు పోయడం వంటి ఆచారాలను భక్తులు పాటిస్తారు.ఈ ఏడాది నాగ పంచ మి.. ఆగస్టు 17వ తేదీన నిర్వహించనున్నారు.

**అమ్మవారి వ్రతాలకు..ప్రత్యేక ప్రాధాన్యం..**

**ఆలయాలలో అభిషేకాలు..ప్రత్యేక పూజలు.**

వరలక్ష్మీ వ్రతానికి..ప్రత్యేక శ్రావణమాసంలోని శుక్రవారాలకు కూడా విశేష ప్రాధాన్యం ఉంది. పౌర్ణమికి ముందు వచ్చే.. శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ని ర్వహిస్తారు. ఈ ఏడాది వరలక్ష్మి వ్రతం ఆగస్టు 28వ తేదీన జరగనుంది. లక్ష్మీదేవికి కుంకుమార్చనలు.. పుష్పార్చనలు.. చేసి కుటుంబంలో సుఖ సంతోషాలు.. ఐశ్వర్యము.. ఆరోగ్యము..సౌభాగ్యం..కలగాలని ప్రార్థిస్తారు.

**శ్రావణ పౌర్ణమి.. రక్షాబంధన్..**

ఆగస్టు 28వ తేదీన శ్రావణ పౌర్ణమి.. రక్షాబంధన్ జరుపుకోనున్నారు. సోదర.. సోదరీమణుల అనుబంధానికి ప్రతీ కగా రాఖీ వేడుకలు నిర్వహిస్తారు.వైదిక సంప్రదాయాలను పాటించే వారు జంధ్యాల పౌర్ణమి సందర్భంగా..నూతన యజ్ఞోపవీత ధారణ..వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**శ్రీకృష్ణ జన్మాష్టమి..**

శ్రావణ కృష్ణపక్ష అష్టమి రోజున శ్రీకృష్ణ జన్మాష్టమిని నిర్వహిస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 4వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్ట మి జరగనుంది. ఆలయాలలో ప్రత్యేక పూజలు.. భజనలు.. నిర్వహించడంతో పాటు చిన్నారులను శ్రీకృష్ణుడు..గోపి కల వేషధారణలో అలంకరించి ఉట్టి సంబరాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

**పొలాల అమావాస్య..**

శ్రావణ కృష్ణపక్ష అమావాస్యను పలుప్రాంతాలలో పొలాల అమావాస్యగా.. పోలేరమ్మ అమావాస్యగా నిర్వహిస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 11వ తేదీన పొలాల అమావాస్యను నిర్వహించనున్నారు. రైతులు తమ ఎద్దులను అలంకరిం చి..ప్రత్యేక పూజలు చేస్తారు. పంటలు సమృద్ధిగా పండాలని..కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవ తలను ప్రార్థిస్తారు.

**ఆలయాలలో ఆధ్యాత్మిక సందడి..**

శ్రావణమాసం సందర్భంగా మండలంలోని ఆలయాలలో ప్రత్యేక అభిషేకాలు.. అర్చనలు.. వ్రతాలు.. నిర్వహిస్తున్నా రు. ముఖ్యంగా మహిళలు..పెద్దలు..మంగళ గౌరీ.. వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొన నుండటంతో ఆలయాలలో ఆధ్యా త్మిక సందడి నెలకొననుంది. వరలక్ష్మీ వ్రతం ఐశ్వర్యం.. సౌభాగ్యానికి ప్రతీక..మేడూరి కిరణ్ కుమార్ వేద పురోహితులు. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారాలలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు.. కుటుంబ శ్రేయస్సు కోసం ఆచరిస్తారు. పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారం నిర్వహించే ఈ వ్రతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా.. కుటుంబంలోని సుఖసంతోషాలు.. ఆరోగ్యం.. ఐశ్వర్యం.. సౌభాగ్యం.. కలుగుతాయని భక్తుల విశ్వాసం.

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌నీటి వనరులను పరిరక్షిస్తూ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి**

**జిల్లాలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి..**

**కలకోట పెద్ద చెరువు, మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధి పురోగతి**

**పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



బోనకల్, ప్రభాత వార్త : ఖమ్మం జిల్లా లోని సహజ సిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సి న అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం బి+1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, బోనకల్ తహసీల్దారు సుధాకర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమాలకు నిలయం దుమ్ముగూడెం

**స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆనాటి దుమ్ముగూడెం నాయకత్వం**

**దుమ్ముగూడెం లో నేటికీ చెక్కుచెదరని స్వాతంత్ర ఉద్యమ జాతీయ నాయకుల విగ్రహాలు**

**80 వ స్వాతంత్ర వేడుకలకు సిద్ధమవుతున్న దుమ్ముగూడెం గ్రామం**







దుమ్ముగూడెం ప్రభాతవార్త : ఆ గ్రామం ఎన్నో ఉద్యమాలకు నిలయం ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన చరిత్ర ఆ గ్రామానిది స్వాతంత్ర్యోద్యమంలో భారతదేశ జాతీయ నాయకత్వం పిలుపుతో ఉద్యమాలు చేపట్టి బ్రిటిష్ పాలకుల లాటిదెబ్బలను ఎదుర్కొని పోరాడిన నాయకత్వ పటిమ ఆ గ్రామానిది ఆ గ్రామమే భద్రాచలం డివిజన్లోని దుమ్ముగూడెం గ్రామం బ్రిటిష్ పాలకులను ఎదిరించి అనేకమంది నాయకులు జైలు పాలయ్యారు భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత కేంద్ర రాష్ట్ర నాయకత్వంతో ఇక్కడ నాయకులకు సత్సంబంధాలు ఉండేవి అనేకమంది మేధావులను విద్యావంతులను రాజకీయ నాయకులను కవులను కళాకారులను తయారుచేసిన గ్రామం దుమ్ముగూడెం ఎక్కడ తలవంచకుండా పోరాటపటిమ చూపించిన చరిత్ర దుమ్ముగూడెం గ్రామానిది నేటికీ చెక్కు చెదరని జాతీయ నాయకుల విగ్రహాలు ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో భారతదేశంలో కీలక పాత్ర పోషించిన పలువురి నాయకుల విగ్రహాలను ఆనాటి దుమ్ముగూడెం నాయకత్వం దుమ్ముగూడెం గ్రామంలో నిర్మించింది ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న జాతీయ నాయకులైన మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ పండిత్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహాలు దుమ్ముగూడెం గ్రామంలో నిర్మించారు ఆనాడు దుమ్ముగూడెం పెద్దలు నిర్మించిన విగ్రహాలు నేటికీ చెక్కుచెదరకుండా దర్శనమిస్తుంటాయి అటువంటి విగ్రహాలు మరెక్కడ లేవనడంలో సందేహంలేదు నేటితరం ప్రజలకు యువతకు దేశభక్తిని పెంపొందించేందుకు ఆ విగ్రహాలు ఎంతో దోహదపడుతున్నాయి 80 వ స్వాతంత్ర వేడుకలకు గ్రామం ముస్తాబు భారతదేశ 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు దుమ్ముగూడెం గ్రామం ముస్తాబౌతుంది దుమ్ముగూడెం గ్రామంలో ఆనాటి గ్రామ పెద్దలు నిర్మించిన జాతీయ నాయకులైన మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహాల వద్ద స్వాతంత్ర వేడుకలు నిర్వహించేందుకు దుమ్ముగూడెం ముస్తాబయింది ఏది ఏమైనా ఆనాటి దుమ్ముగూడెం లో ఉండే నాయకత్వం స్ఫూర్తిగా నేటితరం యువకులు భావితరాలకు బంగారు బాటలు వేసే విధంగా ముందుకు సాగాలి .

# శ్రీకృష్ణ జన్మ స్థలానికి సిండికేట్ సృష్టికర్త కనకరాజు అలియాస్ నకిలీ బంగారు రాజు?

**హైదరాబాద్‌లో ఈఓడబ్ల్యూ పోలీసుల అదుపులో కనకరాజు అలియాస్ నకలి బంగారు రాజు?**

**ఆర్థిక వ్యవహారాలపై ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు? అధికారిక ప్రకటన కోసం ఉత్కంఠ**




ఇల్లందు, ఆగస్టు 14, ప్రభాతవార్త

ఇల్లందులో కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన 'సిండికేట్' వ్యవహారానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కనకరాజు ను హైదరాబాద్‌లో ఈఓడబ్ల్యూ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే ఈ అరెస్ట్‌కు సంబంధించి పోలీసు శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

**కనకరాజు అరెస్ట్ నిజమేనా..?**

హైదరాబాద్‌లో ఈఓడబ్ల్యూ అధికారులు కనకరాజును అదుపులోకి తీసుకుని ఆర్థిక వ్యవహారాలపై విచారిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆయనపై ఏ కేసు నమోదు అయింది? ఏ సెక్షన్లు వర్తింపజేశారు? అరెస్ట్‌కు అసలు కారణాలేమిటి? అనే అంశాలపై అధికారిక సమాచారం ఇంకా బయటకు రాలేదు.

**ఆర్థిక లావాదేవీలపైనే దృష్టి?**

కనకరాజు కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. భారీ మొత్తాల డబ్బు లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో బ్యాంకు ఖాతాలు, నగదు బదిలీలు, సంబంధిత పత్రాలను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**'సిండికేట్' వ్యవహారంలో కనకరాజు పేరు**

ఇల్లందులో 'సిండికేట్'గా ప్రచారంలో ఉన్న వ్యవహారానికి కనకరాజు ప్రధాన వ్యక్తిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్న సమాచారం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.

**ఆరోపణల వెనుక వాస్తవం ఎంత..?**

**ఆర్థిక లావాదేవీలు ఎంత మేర జరిగాయి..?**

**ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలేమిటి..?**

అనే ప్రశ్నలకు దర్యాప్తులోనే సమాధానాలు రావాల్సి ఉంది.

**కనకరాజు వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం?**

కనకరాజుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను అధికారులు లోతుగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. డబ్బుల ప్రవాహం, లావాదేవీల స్వరూపం, ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించే దిశగా దర్యాప్తు సాగుతున్నట్లు తెలుస్తోంది.

**అధికారిక ప్రకటన ఎప్పుడు?**

ప్రస్తుతం కనకరాజు అరెస్ట్ జరిగినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ పోలీసు శాఖ నుంచి అధికారిక ధృవీకరణ రాకపోవడం గమనార్హం. దీంతో అరెస్ట్ నిజమేనా? లేక దర్యాప్తులో భాగంగా విచారణకు మాత్రమే తీసుకెళ్లారా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రచారం కాదు.. నిజం తేలాలికనకరాజు పై వస్తున్న ఆరోపణలు, అరెస్ట్ సమాచారం ప్రస్తుతం అధికారికంగా ధృవీకరించబడలేదు. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించలేం. ఒకవేళ ఆరోపణలు రుజువైతే చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

**ఆర్థిక వ్యవహారాల వెనుక అసలు కథేంటి..?**

**ఈఓడబ్ల్యూ దర్యాప్తులో ఏం తేలనుంది..?**

ఇప్పుడు ఇల్లందులో హాట్‌టాపిక్‌గా మారిన ఈ ప్రశ్నలకు అధికారిక ప్రకటనతోనే తెరపడనుంది..

## తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల సమావేశం.
## మారెళ్ళపాడు నిర్మాణ పనుల పై చర్చ.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 14:
మండల పరిధిలోని కాకతీయుల కాలంనాటి తుమ్మల చెరువుకు గోదావరి జలాలు తరలించే మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకం పైపులైన్ పనులకు సంబంధించి భూ నిర్వాసితులు పనులను అడ్డుకున్న అంశం పై చర్చించేందుకు శుక్రవారం సాయంత్రం మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో తుమ్మల చెరువు ఆయకట్టు రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు నిర్వాసితుల అంశంపై చర్చించి నిర్వాసిత రైతుతో సంప్రదింపులు జరిపి నచ్చచెప్పి కాలువ పనులు పూర్తి అయ్యేటట్లు మాట్లాడాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రేపు మారెళ్ళపాడు మోటార్ డ్రై రన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వస్తున్న సందర్భంగా అవసరమైతే ఈ అంశాన్ని మంత్రి తుమ్మల దృష్టికి తీసుకు వెళ్లి ఆ నిర్వాసిత రైతుకు మంత్రి తో హామీ ఇప్పించే అంశం కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు,ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో వరుణయాగం.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 14:
శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా రామచంద్రపురం గ్రామంలోని శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు,కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం,గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా వరుణయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించడంతో పాటు, ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేక రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వరుణదేవుడిని ప్రార్థిస్తూ వరుణయాగం నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు

## పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామకృష్ణ.

పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 14.



జిల్లా పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రామకృష్ణ విజయం సాధించారు.రామకృష్ణ ప్రస్తుతం మండల పరిధిలోని ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ రైటర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన రామకృష్ణకు పోలీసు సిబ్బంది, సహచరులు అభినందనలు తెలిపారు.

## ఎక్సలెంట్ విద్యాసంస్థల అధినేత ఖాదర్ మృతి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14:



మణుగూరులోని ప్రముఖ ఎక్సలెంట్ విద్యాసంస్థల అధినేత ఖాదర్ (57) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన వెంటనే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారులు, లయన్స్, రోటరీ, వాసవీ క్లబ్ల నిర్వాహకులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఖాదర్ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఖాదర్ మృతికి సంతాప సూచకంగా మణుగూరు సబ్డివిజన్ పరిధిలోని ప్రైవేట్ విద్యాసంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఖాదర్ విద్యార్థుల భవిష్యత్తు, క్రమశిక్షణతో కూడిన విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఫీజు రాయితీలు ఇవ్వడమే కాకుండా ఉచిత విద్యను కూడా అందించారు. ఆయన వద్ద చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డారు. ఆయన మరణం మణుగూరు విద్యా రంగానికి తీరని లోటు అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ఆకాంక్షించారు.

## మత్తు పదార్థాలపై పోలీసుల ఉక్కుపాదం

ఇద్దరికి టెస్ట్‌లో పాజిటివ్, డీఅడిక్షన్ సెంటర్‌కు తరలింపు

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు14



మాదక ద్రవ్యాలకు బానిసైన ఇద్దరు వ్యక్తులను అశ్వాపురం పోలీసులు అదుపులోకి తీసుకుని పరీక్షలు నిర్వహించగా, వారికి మాదక ద్రవ్యాల వినియోగానికి సంబంధించిన పరీక్షల్లో పాజిటివ్గా నిర్ధారణ అయింది.దీంతో వారిని చికిత్స,పునరావాసం నిమిత్తం భద్రాచలంలోని డీ అడిక్షన్ సెంటర్కు తరలించారు. ఈ సందర్భంగా అశ్వాపురం ఇన్స్పెక్టర్ చిలువేరు ఎల్లయ్య మండల ప్రజలకు కీలక సూచనలు చేశారు. మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని,ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని తమ భవిష్యత్తును బంగారు బాటలో నడిపించుకోవాలని కోరారు.మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని,కన్నవారికి, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలని యువతకు సూచించారు. మాదక ద్రవ్యాలను తీసుకోవడం, విక్రయించడం,కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు.మత్తు పదార్థాల సరఫరా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అశ్వాపురం సీఐ చిలువేరు ఎల్లయ్య స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వినియోగాలు,సాంఘిక కార్యకలాపాలు వంటి విషయాలు ప్రజల దృష్టిలో పడితే 8712682093 కాల్ చేయాలని సూచించారు.

## న్యూడెమోక్రసీ పార్టీలో చేరిన జగ్గన్న



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14:
సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ (వైకే వర్గం) అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు దుబ్బాక రామయ్య (జగ్గన్న) దంపతులు వైకే వర్గానికి రాజీనామా చేసి, శుక్రవారం మణుగూరులో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ (పెద్ద చంద్రన్న) పార్టీలో చేరారు. భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం సంయుక్త జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా నాయకులు సింగనబోయిన రామన్న వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ... 50 ఏళ్లుగా విప్లవోద్యమంలో ఉన్న జగ్గన్న పెద్ద చంద్రన్న పార్టీలో చేరడం హర్షణీయమన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని, ఈ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు నాయకురాళ్ల వీరమళ్ల ఉమ, శారు కవిత తదితరులు పాల్గొన్నారు.




## ఎక్స్ లెంట్ స్కూల్స్ అధినేత ఖాదర్ మృతికి ఎమ్మెల్యే పాయం నివాళులు



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు14:
మణుగూరులోఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత ఎండీ. ఖాదర్ అనారోగ్యంతో మృతిచెందగా, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం సంతోష్ నగర్లోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యారంగంలో ఖాదర్ చేసిన సేవలు అభినందనీయమని, ఆయన మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. శోకసప్త కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి కవాసి లఖ్మాను



## కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14:
ఛత్తీస్గఢ్ మాజీ మంత్రి, కుంట ఎమ్మెల్యే కవాసి లఖ్మాను భద్రాచలం పర్యటన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లఖ్మాను పాయం వెంకటేశ్వర్లు శాలువాతోసత్కరించారు.అనంతరం పలు అంశాలపై ఇరువురు నేతలు కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ లక్ష్మీపురం పీఏసీఎస్ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాటం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి నాట్లు వేయవద్దు మణుగూరు ఏవో రాహుల్ రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14:



మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం మరియు భారత వాతావరణ శాఖ (ఐఎండీ ) సూచనల మేరకు రైతులు వరి నాట్లు వేయవద్దని మండల వ్యవసాయ అధికారి వి. రాహుల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున, వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పెసర, కందులు, మినుములు వంటి పప్పు దినుసులు, కూరగాయల పంటలు సాగు చేయాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# డిసెంబర్ నాటికి వంద పడకల ఆసుపత్రి పూర్తి చేయాలి

## పనుల్లో వేగం పెంచాలి.. నాణ్యతలో ప్రమాణాల్లో రాజీ ఉండకూడదు: కలెక్టర్

..ఇల్లందు, ఆగస్టు 14, ప్రభాతవార్త:

ఇల్లందు పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, తాగునీటి నిర్వహణ, వ్యవసాయ రంగం, విద్యా సంస్థల పనితీరుపై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం పట్టణంలో విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించిన ఆయన.. రూ.37.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఇల్లందు చెరువు, సుందిమళ్ల టీజీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్‌లోగా ఆసుపత్రి అందుబాటులోకి..రూ.37.50 కోట్లతో నిర్మిస్తున్న నూతన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ



పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులతో పాటు కొనసాగుతున్న నిర్మాణ దశలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి మ్యాప్‌ను పరిశీలిస్తూ ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్, ఐసీయూ, ఎమర్జెన్సీ, వార్డులు, వెయిటింగ్ హాల్, మరుగుదొడ్ల తదితర విభాగాల ఏర్పాటుపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విభాగాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా ఐసీయూ, ఎమర్జెన్సీ విభాగాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తయ్యేలా పనుల వేగాన్ని పెంచాలని స్పష్టం చేశారు. నిర్మాణ సంస్థ, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచిస్తూ.. నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ ఉండకూడదని హెచ్చరించారు. వినియోగించే నిర్మాణ సామగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. తాగునీటికి తొలి ప్రాధాన్యం..ఇల్లందు చెరువును పరిశీలించిన



కలెక్టర్ ప్రస్తుత నీటిమట్టం, నిల్వ సామర్థ్యం, పూర్తి స్థాయి నీటిమట్టం, గరిష్ట నీటిమట్టం, తాగునీటి వినియోగం, నీటి విడుదల తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. చెరువు పూర్తి స్థాయి నీటిమట్టం 219.150 మీటర్లు, గరిష్ట నీటిమట్టం 219.750 మీటర్లు కాగా.. పూర్తి నిల్వ సామర్థ్యం 45 ఎంసీఎఫ్‌టీ, నీటి విస్తీర్ణం 136.23 ఎకరాలు, క్యాచ్‌మెంట్ ఏరియా 26 చదరపు కిలోమీటర్లుగా అధికారులు వివరించారు. ప్రతిరోజూ తాగునీటి అవసరాలకు 0.0177 ఎంసీఎఫ్‌టీ నీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇది సుమారు 5.01 లక్షల లీటర్లకు సమానం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ నీటి వృథాను అరికట్టాలని స్పష్టం చేశారు. వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలుచెరువు నీటి ఆధారంగా జరుగుతున్న వ్యవసాయంపై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. రొంపేడు, చల్లసముద్రం తదితర ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, నీటి లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును తగ్గించి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పెసర వంటి పంటల వైపు రైతులను మళ్లించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంసుదిమళ్ళ టీజీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, వసతి, భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గత విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలుసుకున్న కలెక్టర్అదే ఫలితాన్ని కొనసాగించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందించాలని, ప్రతి విద్యార్థి ప్రగతిని ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లైబ్రరీ.. కంప్యూటర్ ల్యాబ్‌పై ఆరాపాఠశాలలోని లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్ వాటిని విద్యార్థులు ఎంతవరకు వినియోగిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థుల్లో పఠన అలవాట్లు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందేలా అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. లీకేజీలకు తక్షణ పరిష్కారంపాఠశాల భవనంతో పాటు భోజనశాలలో వర్షాకాలంలో లీకేజీలు ఏర్పడుతున్నాయని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా మరమ్మతులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. మెనూ.. నాణ్యతపై నిఘాభోజనశాలను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలవుతోందా? అని ఆరా తీశారు. వంటకు వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లు, ఆహార పదార్థాల సరఫరా, ఫుడ్



మానిటరింగ్ కమిటీ పనితీరును పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని ఆహార నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. స్టోర్ రూమ్‌లో స్వయంగా తనిఖీస్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ అక్కడ నిల్వ ఉన్న బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. నిల్వలను సక్రమంగా భద్రపరచడంతో పాటు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, పౌష్టికాహారం అందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీం, ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇంజనీరింగ్, వ్యవసాయ శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య విలేకరులే వారదులు.

గుండాల, ఆగస్టు 14 ప్రభాతవార్త :

జర్నలిస్టులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ నవ సమాజానికి నాంది పలకాలని తాసిల్దార్ సంగీత పిలుపునిచ్చారు. శుక్రవారంగుండాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రముఖులు మానాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె ప్రసంగిస్తూ నేటి సమాజంలో సంచలనాత్మకంగా వార్తలు రాసి పీడిత, తాడిత వర్గాలకు బాసటగా జర్నలిస్టులు నిలవాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని మేలుకొలిపేదే జర్నలిజమని విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజ మార్పు కోసం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం విలేకరులు కృషి చేయాలని కోరారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు విలువల్ని కాపాడుకుంటూ సమ సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ముఖ్యంగా గుండాల లాంటి మారుమూల ప్రాంతాల్లో విద్యా, వైద్య రంగాల్లో వెనుకబడి ఉన్నాయని ఆ రంగాల అభివృద్ధికి పత్రికల ద్వారా అధికారులకు సమాజానికి తెలిసే విధంగా వార్తలు రాసి ప్రజల్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి బాలరాజు మాట్లాడుతూ విలేకరులు సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని కోరారు. ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల పాత్ర సమాజంలో గొప్పదని



మారుమూల ప్రాంతమైన ఈ గుండాల మండలంలో విద్యా వైద్యంలో వెనుకబడి ఉందని ఆ రంగాల అభివృద్ధికి తమ కలం ద్వారా విశ్లేషణాత్మకమైన వార్తలు రాసి మార్పు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోరం సీతారాములు, జర్పుల కిషన్, కల్తీ రాధా, ఈసం సుమలత, కల్తి రజిత, కల్తి కృష్ణవేణి, కల్తి కృష్ణారావు, భూక్య మంగమ్మ, చింత వెంకటేశ్వర్లు, ఈసం సంజీవరావు, ఢిల్లీ వసంతరావు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముక్తి సత్యం, వై వెంకన్న, గడ్డం లాలయ్య, ఈసం శంకర్, ఎస్కే ఖదీర్, వాంకుడోత్ బికోజి, పూణెం శ్రీను, గుంపిడి వెంకటేశ్వర్లు, గోవింద నరసింహారావు, తెల్లం భాస్కర్, మోకాళ్ళ వీరస్వామి, గడ్డం వీరన్న, రాంబాబు, కొడెం వెంకటేశ్వర్లు, వాకబోయిన చంద్రయ్య దొర, ఊకే వెంకటేశ్వర్లు, వాగబోయిన రమేష్, షాహిద్, గడ్డం శ్రీను, సోలం సతీష్, ప్రముఖ వ్యాపారస్తులు తిరుకోళ్లూరి (పట్వారి) వెంకన్న, మానాల ప్రభాకర్, లక్ పతి, వీరస్వామి, వ్యవసాయ అధికారి వెంకటరమణ, ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ప్రెస్ క్లబ్ సభ్యులు నాగరాజు, తిరుపతి, యాకూబ్, రంజిత్, యాకయ్య, పాపా చారి, నారాయణ,రాజు, రామకృష్ణ, సారంగపాణి, రామకృష్ణ, సురేష్, సత్యం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## ఆరుతడి పంట వైపు రైతులు మొగ్గు చూపాలి ..



టేకులపల్లి, ప్రభాతవార్త:

ఎల్ ని నో ప్రభావంతో వర్షపాతం తక్కువ పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని లచ్చగూడెం గ్రామం లో వ్యవసాయ శాఖ అధికారులు ఏ డి ఏ లాల్చంద్ ఏవో అన్నపూర్ణ ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ రైతులకు సూచించారు లచ్చగూడెం గ్రామంలో పారికలచెరువు పరిధిలోని సుమారు 1000 ఎకరాలలో బోడుకుప్పరాయి గ్రామాలలో ఉన్న 250 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలిపారు వర్షభావం లేనందున రాబోయే రోజులలో రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయి కావున ఆరుతడి పంటలు వేసి రైతులు నష్టాల పాలు కాకుండా వ్యవసాయం చేసుకోవాలని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



టేకులపల్లి, ప్రభాతవార్త

టేకులపల్లి మండలంలోని పర్యటించి ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాల సభ్యులకు పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ టేకులపల్లి మండలం ఏ కాలనీ తండా గ్రామానికి చెందిన ధరావత్ తులిశా కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సాయం చేశారు, మండలంలోని పెట్రామ్ చెలక గ్రామానికి చెందిన ముచ్చ రాజు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు కొప్పురాయ్ గ్రామానికి చెందిన గుగ్గల హనుమంతు కుటుంబానికి పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పంచామృతములతో అభిషేకం

గుండాల, ఆగస్టు 14 ప్రభాతవార్త :



శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలో గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లులకు ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణదాత మండల కేంద్రానికి చెంది నతిరుక్కోళూరు వెంకటేశ్వర్లు (పట్వారి వెంకన్న), హరిప్రియ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి పంచామృతములతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.




# ఉపాధ్యాయుల పోస్ట్ కార్డు ఉద్యమం

**దమ్మపేట రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లు ఏ జి హెచ్ ఎస్అంకంపాలెం, ఏ. హెచ్ ఎస్ పార్కెల గండి, ఏ జి హెచ్ ఎస్ డి.గొల్లగూడెం,ఎహెచ్ఎస్ చీపురుగూడెం ఉపాధ్యాయులు పోస్ట్ కార్డు క్యాంపెన్లో భాగంగా తమ సమస్యలపై సీఎంకు పోస్ట్ కార్డు ద్వారా విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన మారుమూల గ్రామాల్లో ఎందరో గిరిజన విద్యార్థులకు విద్యను అందించి వారి ఉన్నతికి ఉపయోగపడిన పాఠశాలలో నేడు



నిర్లక్ష్యానికి గురవుతున్నాయని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలపై చూపుతున్న శ్రద్ధ,ఆశ్రమ పాఠశాలలపై లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండిట్ పీఈటీ పోస్టులను అప్డేట్ చేసిన ప్రభుత్వం కేవలం గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేయుచున్న సుమారు 300 నుంచి 400 వరకు ఉన్న పండిట్, పీఈటీల అప్గ్రేడేషన్ను గాలికి వదిలేసి సవతి తల్లి వలె ప్రేమను కురిపిస్తుందని ఎద్దేవా చేశారు వెంటనే గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేయుచున్న పండిట్ పిటి పోస్టులను అప్డేట్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పర్యవేక్షణ అధికారులను ట్రైబల్ ఎంఈఓ డిప్యూటీఈవో, డీఈవో పోస్టులను మంజూరు చేసి పదోన్నతుల ద్వారా నింపాలని కోరారు. గిరిజన ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు మంజూరు చేయాలని ఆశ్రమ పాఠశాలకు కంప్యూటర్ ఫ్యాకల్టీ,ఏఎన్ఎం, స్కావెంజర్ పోస్టులను మంజూరు చేసి నియమించాలని సి ఆర్ టి లకు బేసిక్ పే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకంపాలెం, పార్కెల గండి, డి.గొల్లగూడెం చీపురుగూడెం, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు, దమ్మపేట మండల శాఖ పాల్గొన్నారు.

## ఎసై రాజేష్‌కు ప్రశంశాపత్రం అందజేసిన ఎస్పీ

**దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:**



శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన ఎసై బంధం రాజేష్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించి శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఇటీవల చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ కేసును ఎస్సై బంధం రాజేష్ అత్యంత చాకచక్యంగా విచారించి, కేసును విజయవంతంగా ఛేదించారు. ఆయన చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రంను జిల్లా కార్యాలయంలో అందుకున్నారు. దమ్మపేట మండల పరిధిలోని శాంతిభద్రతలతో పాటు, స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని ప్రశంసించారు. అనేక కేసులను, మండల సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఎస్సైకు స్థానిక ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## సాగుకు నీళ్లు ఇవ్వండి

**పెనుబల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త**



రాఘోని ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు చేపట్టి సాగుకు నీళ్లు ఇవ్వాలని రైతులు స్థానిక శాసనస భ్యులు, మంత్రులను, అధికారులను వేడుకుంటున్నారు. రాఘోని ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫారంలోని రాజు వైరు దొంగిలించబడటంతో పాటు, మోటార్లు మరమ్మత్తు కూడా ఉన్నాయని వీటిని తక్షణమే బాగు చేపించి తమ పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని నాటు వేసిన వరి పొలాల్లో మోకాళ్లపై కూర్చొని ప్రాధేయపడుతున్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా ఐదు గ్రామాలకు సంబంధించిన రైతుల పంట పొలాలకు సాగు నీరు అందుతుందని, పథకం మరమ్మతులతో ఉన్నందువల్ల రైతులు భారీ ఎత్తున నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో నాట్లు వేసి నెలరోజులు పూర్తయిందని ఎత్తిపోతల పథకం ఆయకట్టు ప్రాంతాలైన పెనుబల్లి, వి ఎం బంజరు, గంగదేవి పాడు, రామచంద్ర రావు బంజర్, బయన్నగూడెం గ్రామాల్లో రైతులు తమ పొలాల్లో అరకొరగా నాట్లు వేశారని ప్రస్తుత వర్షా బావ పరిస్థితులు కారణంగా వేసిన వరి పెర్లు ఎండిపోతున్నాయి అన్నారు తమ ఆవేదన అర్థం చేసుకొని వెంటనే రాఘోనీ ఎత్తిపోతల చేపట్టి సాగునీరు అందించాలని ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## మంత్రి పొంగులేటిని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు

**పెనుబల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త**

మంత్రి పొంగులేటిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లేదని పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను పెనుబల్లి మండల కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని సప్తపది ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కౌశిక్ రెడ్డి పై మండిపడ్డారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి నీ విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదని అన్నారు. ప్రభుత్వాలను మార్చగలిగే ప్రజాదారణ కలిగిన నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. మంత్రి పొంగులేటి పార్టీలు మారినట్లు కౌశిక్ రెడ్డి మాట్లాడడం సరైన పద్ధతి కాదని అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి మరిచిపోయారా అని మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ అన్ని వర్గాలను మోసం చేశాడని విమర్శించారు. ఈ సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాలనీ ఇల్లు కూడా కట్టించలేదని విమర్శించారు. కెసిఆర్ నమ్మించి మోసం చేశాడని మోసం చేయడంలో కెసిఆర్ పిహెచ్డి చేశారని అన్నారు. కెసిఆర్ కి బుద్ధి చెప్పేందుకే పొంగులేటి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 సీట్లు సాధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మంత్రి పొంగులేటి ప్రభుత్వం మార్చే సత్తా కలిగిన నాయకుడని అంతటి దమ్మున్న నాయకుడు మంత్రి పొంగులేటిని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డి లేదని కౌశిక్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై స్థాయిని మరిచి మాట్లాడితే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని మరలా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు మేకతొట్టి కాంతయ్య, చీకటి రామారావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోడిపందాల స్థావరంపై పోలీస్‌ల దాడి

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త:**




మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై పోలీస్‌లు శుక్రవారం దాడి చేశారు. కోడిపందాలు నిర్వహిస్తున్న సమాచారం మేరకు ఎసై యయాతి రాజు తన సిబ్బందితో దాడి చేయగా ఐదుగురిని అరెస్ట్ చేసి రెండు ద్విచక్రవాహనాలను, కోడిపుంజును, రూ.2100 నగదును స్వాధీనం చేసుకున్నారు. మరికొందరు అక్కడి నుండి పరారైనట్లు పోలీస్‌లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై తెలిపారు.

## గొర్రెల మేతకు ప్రతీ సంఘానికి 20 ఎకరాల భూమి ఇవ్వాలి

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త:**



ప్రతీ గొర్రెల సహకార సంఘానికి మేతకు 20 ఎకరాల భూమిని ఇవ్వాలని సంఘ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గుమ్మడవల్లిలో గొర్రె కాపరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20న సుజాతనగర్ లో జరిగే జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఈ జిల్లా మహాసభలు కు అశ్వారావుపేట మండల గొర్రెల కాపరులు అందురూ రావాలసిందిగా అయిన కోరారు. ప్రతి గొర్రెల సహకార సంఘానికి మేతకు 20 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించాలని, గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ఇవ్వాలని, గొర్రెలకు మేకలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, గొర్రె కాపరులలో చదువుకున్న నిరుద్యోగ యువతకు రూ.30 లక్షల తో గొర్రెల ఫామ్ కు రుణాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, లక్ష్మన్ రావు, నక్కనబోయిన రమేష్, గొనుల రాంబాబు, రాజు, వీరబాబు, చల్లా నాగేశ్వరరావు, రామకృష్ణ, సాయిల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బూట్లు పంపిణీ

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న బూట్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఇచ్చే స్కూల్ కిట్ పంపిణీ లో భాగంగా బూట్లు విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని వినియోగం చుకొని చదువులో మంచి ప్రతిభను కనబర్చాలని ఇచ్చిన వస్తువులను జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# మంత్రి పొంగులేటిని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు

## కౌశిక రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన కాంగ్రెస్ నేతలు

**సత్తుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**



రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి లేదని సత్తుపల్లి కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ2018 కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరింది నీవు.మా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు అని ఎద్దేవా చేశారు.స్వతహాగా కాంట్రాక్ట్ వర్కులు చేస్తూ అభివృద్ధి చెందిన నాయకులు మా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనినీవు గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ హయంలో పేదలకు ఎన్నిఇండ్లుఇచ్చారో చెప్పాలని,కాంగ్రెస్ ప్రభుత్వం నియోజక వర్గానికి 3 వేల 500 ఇండ్లు ఇచ్చిన ఘనత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ది అని వారన్నారు.మంత్రి పొంగులేటి పెద్ద తరహాగా మాజీ సిఎం కేసిఆర్ కాళ్ళకు దండం పెట్టి ఆశీస్సులు తీసుకున్నారుఅంతే గాని కాళ్ళు పట్టుకోవాల్సి న అవసరం మా మంత్రి కి లేదు అనివ్యాఖ్యానించారు.అప్పట్లో పదవులు ఇస్తామని నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసిన వ్యక్తి మీ కేసిఆర్ ,ప్రజల నుంచి వచ్చిన నాయకుడు మా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనిఉమ్మడి ఖమ్మం జిల్లా లో తుమ్మల, పొంగులేటి లాంటి నాయకులను వదులుకొని ఘోరంగా ఓడిపోయిన బిఆర్ఎస్ పార్టీ మీదనిప్రజలు ఆదరించారు కాబట్టే మా నాయకులు గెలిచి చూపించారు రాబోయేది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే నని డాక్టర్ దయానంద్ అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ ఛైర్ పర్సన్ ,వైస్ ఛైర్ పర్సన్, మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, డిసిసిబి డైరెక్టర్ చల్ల గుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు లు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాది చెన్నారావు, కౌన్సిలర్స్ మట్ట దేవజ్యోతి, విరివాడ అపర్ణ నాగభూషణం, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మోలాలి, తదితర కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, పాల్గొన్నారు.

# ఇకనుండి ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో "ప్రజావాణి"

## నోడల్ అధికారి నాగేశ్వరావు

**సత్తుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో ప్రతి వారం మండల స్థాయిలోఏర్పాటు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకనుండి 1782026 సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో, మున్సిపాలిటీ, మండల స్థాయి లో కలిపి నిర్వహించ తలపెట్టినట్లు మండల పరిషత్ అధికారి, నోడల్ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు శుక్రవారం పత్రికలకు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటికి సత్వర పరిష్కారం చూపించేందుకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సత్తుపల్లి నందు ప్రతి సోమవారం మున్సిపాలిటీ, మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంనిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవోకోరుతున్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఫిర్యాదులను ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా సమర్పించవచ్చు నని, ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేశారు. సంబంధిత శాఖలకు చెందిన అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించి, తమ పరిధిలోని సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారులు, సిబ్బందికి సహకరించాలని మండల పరిషత్ అధికారి, నోడల్ అధికారి నాగేశ్వరరావు కోరారు.

# సాయిస్ఫూర్తి కళాశాలలో విద్యార్థులకు క్యూ స్పైడర్ కంపెనీ ఇంటర్వ్యూలు

## ట్రైనర్స్ ఇంజనీరింగ్ ఉద్యోగాలకు 47 మంది ఎంపిక

**సత్తుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**



సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మరోక ప్రముఖ సాఫ్ట్ వెర్ ట్రైనింగ్ కంపెనీ అయిన క్యూస్పైడర్ హైదరాబాద్ వారి సిఎస్ఆర్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ ద్వారా సాఫ్ట్ వెర్ డెవలపర్ ట్రైనర్స్ ఇంజినీర్ ఉద్యోగాలకు 1)సియస్ఈ, 2)సి యస్ యం,3)ఏఐ !! డియస్ ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులు 47మంది ఎంపికైనట్లు కళాశాల సెక్రటరియేట్ !! కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. క్యూస్పైడర్ కంపెనీ ప్రతినిదులువిద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు కళాశాల నుంచి 126మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు.ఈఇంటర్వ్యూలను కంపెనీ యొక్క విధానంలోరాతపరీక్ష,టెక్నికల్ రౌండ్,హెచ్ఆర్ రౌండ్ మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా సాఫ్టేర్ డెవలపర్ ట్రైనర్స్ ఇంజినీర్లుగా 47మందిని ట్రైనింగ్ !! ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిదులు ప్రియదర్శిని టెక్నికల్ లీడర్, కె. చైతన్య హెచ్ ఆర్ సీనియర్ మేనేజర్ లు తెలిపారు. కళాశాల సెక్రటరియేట్!!కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్న కుమారి లు మాట్లాడుతూ అదేవిధంగా సాఫ్టేర్ డెవలపర్ ట్రైనర్స్ ఇంజినీర్లుగా 1)సియస్ఈ విభాగం నుంచి 16మంది, 2)సి యస్ యం విభాగం నుంచి 15మందిని, 3)ఏఐ !! డియస్ విభాగం నుంచి 16మందినిమొత్తం:47మంది ట్రైనింగ్ ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో తమ కళాశాల, విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే నిర్వహించటంజరుగుతుందని చెప్పారు. 126మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్వ్యూ లకు హాజరు అయితే మొత్తం:47 మంది సాఫ్ట్ వెర్ ట్రైనింగ్ ట్రైనర్స్ ఇంజనీర్ ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా సాఫ్ట్ వెర్ ఇంజనీర్లుగా కొలువులు సాధిస్తున్న పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమకళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి సాఫ్ట్ వెర్ డెవలపర్ ట్రైనర్స్ ఇంజనీర్లుగా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించివినూత్నవిషయాలపై విద్యార్థినీ, విద్యార్థులు కలిగి ఉన్న అవగాహన ద్వారా సాఫ్ట్ వెర్ డెవలపర్ ఇంజనీర్లుగా వివిధ కేటగిరిల్లో ట్రైనర్స్ ఇంజనీర్ల ఉద్యోగానికి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు.ఇంజనీరింగ్ చివరిసంవత్సరం పూర్తి అయిన వెంటనేఉద్యోగంలో చేరవలసి ఉంటుందని ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు హైదరాబాద్ లో ఉద్యోగం చేయవలసి ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా ప్రముఖపారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యు లు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి.అన్విద వర్ధువల్ గా విద్యార్థినీ, విద్యార్థినీలకు అభినందనలుతెలియజేసారు. ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలోని అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు అభినందనలు తెలియజేశారు.

# విరాట్ నగర్ కాలనీ వాసులకు విముక్తి

## జామాయిల్ చెట్లు తొలగించిన మున్సిపల్ ఛైర్ పర్సన్

**సత్తుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**





సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని విరాట్ నగర్ కాలనీవాసులు గత కొన్ని సంవత్సరాలనుంచి జామాయిల్ చెట్లు ఇళ్ళ మీద పడతాయేమో అని ప్రమాద బరితంగా భయం గుప్పెట్లో జీవిస్తూ వస్తున్నారు. చిన్నపాటి గాలి దుమ్ము ,వర్షాలు, వచ్చినా పెద్దగా ఏపుగా పెరిగిన జామాయిల్ చెట్లు ఏ సమయంలో ఇళ్ళ మీద గాని లేదా బయట ఉన్న మనుషుల మీద గాని పడి పడతాయో ఏమోనని భయం గుప్పెట్లో కాలం వెళ్ళ తీస్తున్నారు. కాలనీ వాసులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ ఛైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కాలనీవాసులు ఈ జామాయిలు చెట్ల మూలంగా భయం గుప్పెట్లో జీవిస్తున్నారు అనే విషయాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే దంపతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ చెట్లు తొలగించడానికి అనుమతులు తీసుకోవడంతో మున్సిపల్ ఛైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మున్సిపల్ సిబ్బంది, విరాట్ నగర్ కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు దగ్గరుండి శుక్రవారం జామాయిల్ చెట్లను తొలగించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈ జామాయిల్ చెట్లు ఇల్లు మీద గాని మనుషుల మీద గాని పడకుండా సకాలంలో చెట్లు తొలగించినందుకు ఎమ్మెల్యే దంపతులకు, మున్సిపల్ పాలకవర్గానికి విరాట్ నగర్కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# హాజరు శాతం పెరిగింది.. ఆలస్యం అవటం తగ్గింది

## కల్లూరు మండల విద్యాశాఖ అధికారిణి పి. పద్మ

**కల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**



శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్, విద్యార్థినిల తల్లిదండ్రులు బాజీ తదితరులు మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆకస్మికంగా పరిశీలించి, పాఠశాల హెడ్మాస్టర్ కల్లూరు మండల విద్యా అధికారిణి పద్మ తో కలిసి విద్యార్థులకు వడ్డించి, విద్యార్థులతో కలిసి భుజించి భోజనం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్ తెలంగాణ ప్రభుత్వం అల్పాహార పథకం కూడా ఇస్తుందనని సద్వినియోగ్గా చేసుకొని శ్రద్ధగా చదవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓ పొదిల.పద్మ మాట్లాడుతూ అల్పాహార పథకం లో వారం రోజులు వైవిధ్యమైన పదార్థాలు అందిస్తున్నారని, ఆరోగ్యకరంగా శుభ్రంగా ఉంటున్నాయని, దీని ద్వారా విద్యార్థులకు బలమైన అల్పాహారం అందటమే కాక పాఠశాలకు వచ్చే సమయంలో విద్యార్థులు ఆలస్యం కాకుండా స్కూలుకు రావడం జరుగుతుం దని, దీని ద్వారా హాజరు కూడా పెరిగిందని, తల్లిదండ్రుల పైన భారం కూడా తగ్గిందని అని., కావున మీ పిల్లల అందరిని ప్రభుత్వ పాఠశాలకు పంపించండని. ఎంఈఓ పద్మ పేర్కొన్నారు.

# జిల్లాలో 39 నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరు

నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త: జిల్లాలో ఎలాంటి అంతరాయలు లేకుండా నిరంతరం విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారీ వెల్లడించారు. శుక్రవారం నాచేపల్లి గ్రామం వద్ద నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ కు అవసరమైన స్థలంను ఆయన పరిశీలించారు. అనంతరం ఓ ప్రవేట్ చెరువు విద్యుత్ కేపాసిటి పెంపు కోసం చేసుకున్న దరఖాస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయటమే సంస్థ లక్ష్యమని చెప్పారు. అందులో భాగంగా కొత్తగా 39 విద్యుత్ సబ్



స్టేషన్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో ప్రస్తుతం 9 విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నట్లు చెప్పారు. అతి కొద్ది కాలంలోనే జిల్లా కు మొత్తం 41 విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో మూడు సబ్ స్టేషన్ లలో ఇప్పటికే విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మార్చి 20 నాటికి అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా విద్యుత్ ఈవీ చార్జింగ్ స్టేషన్ ల కు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. వాటి స్థలం ను పరిశీలించి తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లను ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున మంజూరు చేయాలని ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. వాటిలో ఎర్రుపాలెం లో టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈఈ (ఆపరేషన్) చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడీఈ (కమర్షియల్) నాగమల్లేశ్వరరావు, ఏడీఈ (ఆపరేషన్) వెంకట్, నేలకొండపల్లి ఏఈ గద్దేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# టోల్ గేట్ సిగ్నల్ పని చేయక వాహనదారులకు నిత్యం ఇబ్బందులు

### ఘర్షణకు దిగిన వాహనదారులు

నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త: పైనంపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన టోల్ గేట్ నిత్యం పంచాయతీలకు వేదికగా మారింది. సిగ్నల్ పని చేయక తీవ్ర జాప్యం అవుతుండటంతో ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ముందున్న వాహనం కదలక పోవడంతో వెనక ఉన్న కారు డ్రైవర్ హారన్ కొట్టినందుకు తీవ్ర స్థాయిలో పంచాయతీ జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పైనంపల్లి గ్రామం వద్ద ఉన్న టోల్ గేట్ దగ్గర శుక్రవారం ఇరువర్గాలు బాహాబాహీకి తలపడ్డారు. ఓ కారు ఖమ్మం నుంచి కోదాడ వైపు



వెళ్తున్న సమయంలో టోల్ గేట్ వద్ద సిగ్నల్ పని చేయకపోవటంతో గేట్ వద్ద వేచి ఉండాల్సి వచ్చింది. కారు లోని యాజమానులు టోల్ గేట్ వారితో వాగ్వివాదంకు దిగారు. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన మరో కారు హారన్ ను కొడుతూ కారు ఎంత సేపు ఉంచుతారు, ముందుకు పోనీయాలని పదే పదే హారన్ కొడుతున్నారు. ఈ నేపథ్యంలో ముందుగా ఉన్న కారు వారు వచ్చి ఎందుకు అలా హారన్ కొడుతున్నావని నిలదీశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాదన తీవ్ర స్థాయికి చేరుకుంది. అసభ్య పదజాలంతో పరస్పరం దూషించుకున్నారు. ఒకరి పై ఒకరు మీదకు దూసుకొస్తూ సవాల్, ప్రతి సవాళ్లను విసురుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతున్న తరుణంలో టోల్ గేట్ సిబ్బంది వచ్చి ఇరువర్గాలకు నచ్చచెప్పటంతో పంచాయతీ ముగిసింది. టోల్ గేట్ సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇలాంటి పంచాయతీలు నిత్యం జరుగుతున్నాయి. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వాహనదారులు అభిప్రాయపడుతున్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలి



నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త: విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి వెల్లడించారు. శుక్రవారం బైరవునిపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొలిపాక నాగమణి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని చెప్పారు. బాల కార్మికులను గుర్తించి వారిని బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో చట్టం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. విద్యార్థులు చెడు మార్గం వదిలేసి సమాజంకు ఉపయోగపడే కార్యక్రమాలలో పాల్గొనాలని చెప్పారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అదే విధంగా ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు చేపడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె చెప్పారు. చిన్నారులకు వాహనాలు ఇవ్వద్దన్నారు. చట్టాల పై అవగాహన కల్పించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ కిషన్ రావు, జీ.సరిత, కె.నాగేంద్ర, జీ.నాగలక్ష్మి, ఈ ఉదయశ్రీ పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభం



.కూసుమంచి, ఆగస్టు 14 (ప్రభాతవార్త ): రాబోయే భవిష్యత్తు అంతా ఎలక్ట్రికల్ వాహనాలదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నేలకొండపల్లి రోడ్డు నందు ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇంధన భారానికి ఎలక్ట్రికల్ బైకు వాడకంతో చెక్ పెట్టొచ్చని అన్నారు రానున్న భవిష్యత్తు వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ఎలక్ట్రికల్ బైకులనే వాడేందుకు ప్రభుత్వాలు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. షోరూం నిర్వాహకుడు గడ్డం భూపాల్ను ప్రత్యేకంగా అభినందించారు. సామాన్యులకు అందుబాటులో ఉండే ధరల్లో 46వేల నుంచి వాహనాలు అందుబాటులో ఉన్నాయని , వాహన కొనుగోలుదారులకు రుణ సదుపాయం కూడా అందుబాటులో ఉందని భూపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్, మాజీ సర్పంచులు, కూసుమంచి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శీతల శవపేటికను కొత్త లింగాల పంచాయతీకి అందజేత

కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొనకంచి బాబు ఇటీవల మృతి చెందారు. తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు కొనకంచి నాగేశ్వరరావు గ్రామ పంచాయతీకి శీతల శవపేటికను శుక్రవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ షేక్ ఫతే మహమ్మద్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, కొత్త లింగాల సర్పంచ్ ఇట్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు వగిడిపల్లి కాటయ్య, ఉపాధ్యక్షులు పై. రమేష్, వార్డు సభ్యులు సతీష్, పంచాయతీ సెక్రటరీ రమేష్, గ్రామ పెద్దలు ఎడ్లపల్లి శేషగిరిరావు, బైరెడ్డి యుగేందర్ రెడ్డి, దుద్దుకూరి నాగేశ్వరరావు, గొడవర్తి సత్యనారాయణ, పండగ కోటి, కమటం వెంకటేశ్వర్లు, గుండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## కాకరవాయిలో ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం.

. తిరుమలయపాలెం ప్రభాత వార్త ఆగస్టు 14.



మండలంలోని కాకరవాయి గ్రామంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన స్పైసీ హబ్ ఫ్యామిలీ రెస్టారెంట్ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నూతన వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరగడం శుభపరిణామమన్నారు. స్థానికంగా ఏర్పాటు చేస్తున్న వ్యాపార సంస్థలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పలువురికి ఉపాధి కల్పిస్తాయని అన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన చౌక ధరల దుకాణాన్ని నరేష్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య, బుద్ధ వంశీకృష్ణ, గుండాల లింగయ్య, తగడబోయిన కృష్ణ, నల్లగట్టు చంద్రకిరణ్, గుండెబోయిన శ్రీశైలం, గుండాల మహేష్, గుండెబోయిన గంగరాజు, గుండాల వెంకన్న పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న స్కూల్ ఎలక్షన్స్..

కూసుమంచి ప్రభాత వార్త ఆగస్టు 14.



కూసుమంచి ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పాఠశాల ఎలక్షన్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులంతా ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఓటింగ్ విధానం, కౌంటింగ్పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధారణ ఎన్నికల నిర్వహణలో తీసుకునే జాగ్రత్తలు, ఏర్పాట్లు, సిబ్బంది మొత్తం ప్రక్రియ కొనసాగించి ఎలక్షన్ కొనసాగించడంతో సాధారణ ఎన్నికలలో పోలింగ్ పై పూర్తి అవగాహన కలిగినట్లయింది. ఓటర్లు, ఏజెంట్లు, బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ పోలింగ్ స్టేషన్, ఇలా ప్రతి అంశం వాస్తవ ఎన్నికలను నిర్వహించే విధానంలోనే తీర్చిదిద్దారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు భద్రత పరమైన చర్యలు చేపట్టారు. ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మాట్లాడుతూ.. ఓటు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కు అని భవిష్యత్తులో ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియను విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా మాక్ ఎలక్షన్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విధానాల పట్ల విద్యార్థుల ప్రాథమిక అడుగుల కోసం విద్యార్థులకు చిన్ననాటి నుండే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కలిగించడం కోసం ఈ మాక్ ఎన్నికలు పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ఎస్డీ నూర్జహాన్, శ్రీలక్ష్మి, హరీశ్, నరేశ్ ప్రధాన భూమిక పోషించారు. ఉపాధ్యాయులు వారికి సహకరించారు.

## పక్షవాత బాధితుడికి రేషన్ కార్డు ఇవ్వడంలో అధికారులు విఫలం

తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగస్టు 14.

సుబ్లేడ్ గ్రామానికి చెందిన కొండ వెంకన్న (55) పక్షవాతంతో బాధపడుతున్నాడు. ప్రభుత్వ పింఛన్ కోసం రేషన్ కార్డు అవసరం కావడంతో గత మే నెలలో మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. సంబంధిత పత్రాలను జీపీఓ ద్వారా తహసీల్దార్ కార్యాలయానికి పంపించారు. మూడు నెలలు గడిచినా రేషన్ కార్డు రాకపోవడంతో కార్యాలయంలో విచారించగా "మీ ఫైల్ మిస్సయింది" అంటూ సిబ్బంది సమాధానం ఇచ్చారని బాధిత కుటుంబం తెలిపింది. రేషన్ కార్డు ఇంకా రాలేదు అనే విషయం పై తహసీల్దార్ను అడిగగా. అవమానకరంగా బాదాకరంగా మాట్లాడారని బాధితుడు ఆరోపించారు.

# వరుస చైన్ స్నాచింగ్‌లకు చెక్

**83 కేసుల కరడుగట్టిన నేరస్తుడి అరెస్ట్!**

**8 మంది అరెస్ట్..**

**అంతర్రాష్ట్ర నేరస్తుడి కోసం ప్రత్యేక బృందాల గాలింపు**

**రూ.26 లక్షల విలువైన 6 బంగారు గొలుసులు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**రాత్రివేళ ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలే టార్గెట్..**

**క్షణాల్లో చైన్ కట్ చేసి పరార్ విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 14 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును ఛేదించి 8 మంది నిందితులను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. నిందితుల నుంచి సుమారు 150 గ్రాముల బంగారంతో తయారైన 6 గొలుసులు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు రూ.26 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

**83 కేసుల కరడుగట్టిన నేరస్తుడు!**

ఈ ముఠాకు ప్రధాన నిందితుడిగా గుర్తించిన సున్నం నాగేంద్రబాబు నాగేంద్ర (35), అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. అతడిపై అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, బూర్గంపాడు, పాల్వంచ, భద్రాచలం, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 83 దొంగతనం కేసులు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**రాత్రివేళ మహిళలే టార్గెట్**

నాగేంద్ర తన సహచరులతో కలిసి రాత్రి వేళ ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకునేవాడని పోలీసులు గుర్తించారు. మహిళల మెడలోని బంగారు గొలుసులను ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో క్షణాల్లో కట్ చేసి అపహరించి, ద్విచక్ర వాహనాలపై అక్కడి నుంచి పరారయ్యేవారని తెలిపారు. ముఠా సభ్యులు కొన్ని సందర్భాల్లో ముందుగానే ద్విచక్ర వాహనాలను చోరీ చేసి, వాటినే తదుపరి నేరాలకు ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది.

**చోరీ సొత్తుకు మహిళలే 'సేఫ్ లాకర్లు'!**

దొంగిలించిన బంగారు ఆభరణాలను నిందితులు తమ వద్ద ఉంచుకోకుండా, ముఠాకు సహకరిస్తున్న మహిళల వద్ద దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల విచారణలో పలు ప్రాంతాల్లో దాచిన ఆభరణాలపై కీలక సమాచారం లభించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.

**10 కేసులకు కీలక ఆధారాలు**

దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 10 కేసులకు సంబంధించి కీలక ఆధారాలను పోలీసులు సేకరించారు. దమ్మపేట పరిధిలో వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని బంగారు నానుతాడు చోరీ చేయడం, బూర్గంపాడు, పాల్వంచ రూరల్ పరిధుల్లో ద్విచక్ర వాహనాలను అపహరించడం, అనంతరం అదే వాహనాలతో పలు ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాయిగూడెం కేసులో ప్రధాన నిందితుడి వద్ద నుంచి 24 గ్రాముల బంగారు చైన్ స్వాధీనం చేసుకున్నారు.

**ముఠాలో ఎవరెవరు?**

ప్రధాన నిందితుడు సున్నం నాగేంద్రబాబుతో పాటు వట్టూరి శాంతరాజు, ఉకి భద్రం వీరభద్రం, బెత్తి కార్తీక్, ఊర లింగయ్య, బెత్తి ఆదిలక్ష్మి, కల్లూరి లావణ్య, అల్లం సారమ్మ !! సగ్గమ్మలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో శాంతరాజుపై దొంగతనం కేసులు, ఊర లింగయ్యపై 12 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**అంతర్రాష్ట్ర నేరస్తుడి కోసం గాలింపు**

ఈ కేసుల్లో మరో నిందితుడైన తమ్మిపేటి బాలవీరస్వామి (50), పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాధాల గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఇతడిని అంతర్రాష్ట్ర నేరస్తుడిగా గుర్తించామని, ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు.

**పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు**

వరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కేసుల ఛేదనలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐలు రాజేష్ కుమార్, యయాతి రాజు, బాటస్వామినాథం, దేవ్ సింగ్, హెచ్‌సీ ప్రసాద్, పీసీలు వెంకటే, ధర్మారావు, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, బాల కృష్ణ, నరసింహారావు, డబ్ల్యూపీసీ మోనిక తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో 200 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14: భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో భారతీయ సేవా సమితి సభ్యుడు దుగ్గి బ్రహ్మతేజ ఆధ్వర్యంలో 200 మీటర్ల జాతీయ పతాక ర్యాలీ శనివారం వైభవంగా నిర్వహించారు. మణుగూరు లోని అశోక్ నగర్ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన అంబేద్కర్ సెంటర్ మీదుగా సురక్ష బస్టాండ్ వరకు కొనసాగింది. యువతలో దేశభక్తిని పెంపొందించడం, చెడు అలవాట్లకు దూరంగా ఉంచి బంగారు భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బ్రహ్మతేజ తెలిపారు. ఈ ర్యాలీలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పురప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రజావాణి నిర్వహణకు ఏర్పాటు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**

**ఆగస్టు 17 నుండి మండల ప్రజావాణి**

ప్రభాతవార్త కలెక్టరేట్ ఆగస్టు 14.



మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ సోమవారం నుంచి, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం తరహాలో మండల కేంద్రాల్లో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించాలన్నారు. మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీ లోపుగా పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐ డీ లు, యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు. ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రజలకు, అధికారులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాటు చేయటంతో పాటు కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ తదితర పరికరాలను సిద్ధంగా ఉంచాలని అధికారుల ఆదేశించారు. మండల ప్రజావాణి ప్రారంభం, నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా ముందస్తుగా సమాచారం పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సీఈవో దీక్షా రైన, జిల్లా వ్యవసాయశాఖాధికారి దనసరి. పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్సీ వెంకటేశ్వర్లు, విజ్ఞాన వాన శాఖ అధికారి మధుసూదన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, డి సి ఓ గంగాధర్, డి.ఎస్.ఓ చందన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూ ఎస్సీ వాణిశ్రీ చరిత్ర అధికారులు పాల్గొన్నారు

# పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై పరిశీలన**

**ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, ఆగస్టు 14 ప్రభాతవార్త
కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో ప్రగతి మైదానంలో ఏర్పాటు చేస్తున్న వేదిక, అతిథుల గ్యాలరీ, స్టాళ్లు, డెకరేషన్, కూర్చునే ప్రదేశాలు తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, పార్కింగ్, ప్రజల రాకపోకలు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న స్టాళ్లను పరిశీలించి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన నిమిషం వారీ కార్యక్రమ వివరాలను పరిశీలించి, ప్రతి కార్యక్రమం నిర్ణీత సమయానికి సజావుగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నిర్వహించనున్న డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదిక, కూర్చునే ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పనులు చేయలేక ప్రతిపక్షాలపై విమర్శలా..?

**మూడు సంవత్సరాలుగా నిర్మాణం లోనే మారెళ్లపాడు. ప్రభుత్వం రెండు ఎకరాల భూమికి నష్టపరిహారం ఇవ్వలేదా.? ఆగస్టు 15 న తుమ్మలచెరువుకు నీళ్లు ఇవ్వాలి. లేదంటే వేలాది మంది రైతులతో పంప్‌హౌస్ ముట్టడి. రైతు మార్చ్ నిర్వహిస్తాం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు**

**అమరేందర్**

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 14;

మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను మూడు సంవత్సరాలుగా పూర్తి చేయలేని అధికార కాంగ్రెస్ పార్టీ,అందుకు ప్రతిపక్షాలే కారణమంటూ మాట్లాడటం వారి చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ విమర్శించారు.అశ్వాపురం లోని తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ 2023 లో పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నిధులు మంజూరు చేయించి మారెళ్లపాడు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయించి పనులు ప్రారంభించారని గుర్తుచేశారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారం,అధికార యంత్రాంగం మొత్తం చేతిలో ఉండి కూడా పనులు పూర్తి చేయలేక ప్రతిపక్షాలపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆగస్టు 15 నాటికి రైతులకు నీళ్లు అందిస్తామని ప్రభుత్వం,మంత్రులు హామీలు ఇచ్చారని, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనన్నారు. మాట ఇచ్చి నీళ్లు ఇవ్వలేకపోతే రైతులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రెండు ఎకరాల నష్టపరిహారం కూడా ఇవ్వలేరా అని,మారెళ్లపాడు ప్రాజెక్టు పనుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు.కేవలం రెండు ఎకరాల భూమికి నష్టపరిహారం చెల్లించలేని పరిస్థితి ఉంటే,ఇక లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పే మాటలను రైతులు ఎలా నమ్మాలని ప్రశ్నించారు. రైతుల భూములను తీసుకుని,నష్టపరిహారం ఇవ్వకుండా,ప్రాజెక్టు పనులను పూర్తి చేయకుండా కాలయాపన చేయడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.గోదావరి జలాలు స్థానిక రైతుల సాగు భూములకు ముందుగా అందించిన తరవాతే బయటకు తరలించాలని,ఈ ప్రాంతానికి సాగునీరు అందించకుండా గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. స్థానిక రైతాంగానికి నీళ్లు అందకుండా ఒక్క చుక్క నీటిని కూడా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితర మంత్రులు ప్రాజెక్టు వద్దకు పర్యటనలు చేయడం కంటే, రైతులకు నీళ్లు ఎప్పుడు అందిస్తారో స్పష్టమైన తేదీ, కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మంత్రుల పర్యటనల సందర్భంగా రైతులు నీటి కోసం ప్రశ్నిస్తే వారిని అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు.రైతుల గొంతును అణచివేయడం కాకుండా వారి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.ఆగస్టు 15 డెడ్‌లైన్‌పై ప్రభుత్వమే సమాధానం చెప్పాలని,ఆగస్టు 15 నాటికి తుమ్మలచెరువుకు నీళ్లు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో,ఆ గడువు పూర్తవుతున్నా నీళ్లు అందకపోతే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి ఉంటుందని కోడి అమరేందర్ యాదవ్ అన్నారు. రైతుల పంటలు ఎండిపోతుంటే,సాగు భూములు బీడు భూములుగా మారుతుంటే, అధికార పార్టీ మాత్రం రాజకీయ విమర్శలకే పరిమితం కావడం



దురదృష్టకరమన్నారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ఖర్చైన నిధులు,మిగిలిన పనులు,పూర్తి చేయాల్సిన గడువు,రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం తదితర అంశాలపై ప్రభుత్వం ప్రజల ముందు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని,రైతుల సమస్యను రాజకీయ కోణంలో చూడకుండా,ఇది రైతుల జీవనాధారం, సాగునీటి హక్కుకు సంబంధించిన సమస్యగా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తుమ్మలచెరువుకు నీళ్లు అందించడంతో పాటు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఇంకొక వారంలోపు తుమ్మలచెరువుకు నీళ్లు అందించకపోతే వేలాది మంది రైతులు,రైతు కూలీలతో భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో అశ్వాపురం మండలంలో రైతులతో రైతు మార్చ్ నిర్వహించి, అవసరమైతే భారీ ఎత్తున పంప్‌హౌస్ ముట్టడి కార్యక్రమం చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వాలి, మారెళ్లపాడు పూర్తి చేయాలి,భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి అనే డిమాండ్లతో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని కోడి అమరేందర్ యాదవ్ స్పష్టం చేశారు. రైతుల సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ విమర్శలను పక్కనపెట్టి మాటల కంటే చేతల్లో పనులు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

---

## విద్య నైపుణ్యాత అందించడమే శ్రీ గ్లోబల్ లక్ష్యం

**...విద్యార్థుల ప్రతిభపై తల్లిదండ్రులతో ముఖ ముఖి రివ్యూ... క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన వైనం..**



.చింతకాని ప్రభాతవార్త ఆగస్ట్ 14

విద్య నైపుణ్యాతలను విద్యార్థులకు అందించడమే శ్రీ గ్లోబల్ హైస్కూల్ ప్రధాన లక్ష్యమని విద్యా సంస్థల కరస్పాండెంట్ అండ్ ఫౌండర్ ఇనుకుల్లా దివాకర్ రెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని నాగులంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్లో విద్యార్థుల యొక్క ప్రతిభను తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల నేరుగా తల్లిదండ్రులతో ముఖాముఖి రివ్యూ ను శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇనుకుల్లా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దటమే శ్రీ గ్లోబల్ యొక్క సంకల్పం అని ఆయన అన్నారు విద్యార్థులు ఎలా చదువుతున్నారు..? తల్లిదండ్రులు తెలుస్తుందా.. లేదా.. వారిలో ఉన్న నైపుణ్యతను ఉపాధ్యాయులతో పాటు మరోవైపు తల్లిదండ్రులకు పరిపూర్ణమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నందుకు తల్లిదండ్రులతో ముఖాముఖిగా రివ్యూ నిర్వహించడం జరిగిందన్నారు దీని ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపటంతో పాటు తల్లిదండ్రులకు కూడా వారి పిల్లల పట్ల అవగాహన కలిగి ఉండి వారి యొక్క లోపాలు కూడా తెలుసుకునేందుకు దోహదపడుతుందన్నారు విద్యార్థులు తల్లిదండ్రులు రాకతో శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో పండగ వాతావరణ సంతరించుకుంది ఈ కార్యక్రమంలో వాహిని రెడ్డి ప్రిన్సిపాల్ తన్నిరు రామారావు వైస్ ప్రిన్సిపాల్ చాపలమడుగు తిరుపతిరావు ఉపాధ్యాయులు షేక్ సలీం వేల్పుల కోటేశ్వరరావు పవన్ కుమార్, రషీద్ ,మధు, ఉమా , త్రివేణి,శ్రీలక్ష్మి, దివ్య,ఝాన్సీ , విద్య,సుజాత, రేణుక ప్రవళిక విద్యార్థులు తల్లిదండ్రు లు తదితరులు పాల్గొన్నారు

---

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగానికి ముప్పు

వైరా టౌన్ ఆగస్టు 14 (ప్రభాతవార్త)

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగానికి ముప్పు ఉందని అగ్రికల్చర్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆరిబండి ప్రసాదరావు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సిపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నర్వనేని సత్యనారాయణ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శుక్రవారం అధ్యయనశీలి, ఆచరణవాది, ప్రజా సమస్యలపై నిరంతరం అధ్యయనం చేస్తూ వాటి పరిష్కారం కోసం ఉద్యమించిన కామ్రేడ్ నర్వనేని సత్యనారాయణ 5వ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం) వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో ముసలిమడుగు గ్రామంలో "భారత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు వ్యవసాయ రంగంపై ప్రభావం" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య వక్తగా హాజరైన అగ్రికల్చర్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆరిబండి ప్రసాదరావు మాట్లాడుతూ, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత వ్యవసాయ రంగంపై దీర్ఘకాలిక చెడు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దేశీయ రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులకు మార్గం సుగమం చేస్తే, తక్కువ ధరలకు విదేశీ ఉత్పత్తులు దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశించే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికే పెరుగుతున్న సాగు ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, విద్యుత్ ధరల భారంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విదేశీ వ్యవసాయ ఉత్పత్తులతో దేశీయ రైతులు పోటీ పడాల్సి వస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో వ్యవసాయం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతు పండించిన పంటకు ధర నిర్ణయించే హక్కు రైతుకు ఉండాలని, మార్కెట్‌లో రైతు రక్షణకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయాన్ని కేవలం మార్కెట్ సరుకుగా చూడకుండా దేశ ఆహార భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై పారదర్శకమైన చర్చ జరగాలని, వాటి వల్ల ఏ పంటలకు, ఏ ప్రాంతాల రైతులకు, ఏ విధమైన ప్రభావం ఉంటుందనే విషయాలను ప్రజలకు ప్రభుత్వం స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు. దేశీయ రైతులకు రక్షణ కల్పించే విధానాలు రూపొందించకుండా అంతర్జాతీయ మార్కెట్ పోటీకి రైతులను వదిలేయడం సరికాదన్నారు. రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వ రక్షణ అవసరం అని అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సెమినార్ లో ప్రారంభ ఉపన్యాసం చేసిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులకు కనీస మద్దతు ధర, ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ, చౌకైన వ్యవసాయ రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల విషయంలో దేశీయ రైతుల ప్రయోజనాలను ప్రథమ ప్రాధాన్యంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై నిరంతర అధ్యయనం, ప్రజల్లో అవగాహన, ఉద్యమ నిర్మాణం ద్వారానే ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురాగలమని పేర్కొన్నారు.నర్వనేని సత్యనారాయణ ఆశయాలను కొనసాగిద్దాం సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, కామ్రేడ్ నర్వనేని సత్యనారాయణ జీవితాంతం ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ, తాను తెలుసుకున్న విషయాలను ప్రజా



ఉద్యమాలకు అనుసంధానం చేసిన అధ్యయనశీలి, ఆచరణవాదని గుర్తుచేశారు. ఆయన ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలపై అధ్యయనం చేసి ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత కమ్యూనిస్టు ఉద్యమంపై ఉందన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం రైతుల సమస్యలు కాదని, అవి దేశ ఆహార భద్రతకు, గ్రామీణ ప్రజల జీవనానికి, మొత్తం సమాజ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవని తెలిపారు. అందువల్ల వ్యవసాయ రంగాన్ని రక్షించేందుకు విస్తృత ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. తోలుత నర్వనేని సత్యనారాయణ స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఆరిబండి ప్రసాదరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో నర్వనేని సత్యనారాయణ చిత్రపటానికి నర్వనేని కృష్ణయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, కుందనపు నరెంద్ర, నర్వనేని సత్యనారాయణ భార్యా నర్వనేని పద్మావతి, కుమారులు నర్వనేని వెంకటరావు, నర్వనేని శ్రీనివాసరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 14:



ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వికేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి శుక్రవారం తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు.ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులను ప్రజావాణిలో సమర్పించవచ్చని, సంబంధిత మండల స్థాయి అధికారులు స్వయంగా హాజరై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సకాలంలో, సమర్థవంతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ గా ఎంపీడీవో వ్యవహరిస్తారని, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, తమ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని ఎంపీడీవో కోరారు. ప్రజలకు పారదర్శకమైన ప్రజా కేంద్రిత సేవలను అందించడమే మండల స్థాయి ప్రజావాణి ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బచ్చలి కృష్ణమూర్తి భార్య మృతికి నివాళి

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 14 ప్రభాతవార్త:



జిల్లాలోని ఇల్లందు టౌన్ ఇందిరానగర్ ఏరియా పెద్దలు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బచ్చలి క్రిష్ణమూర్తి సతీమణి బచ్చలి నాగరత్నం దశదినకర్మకార్యంలో లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులూ పాల్గొని నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం.శ్రీనివాస్,తాటి.తిరుమలేశ్, మాజీ సర్పంచ్ బండ.వెంకటేశ్వర్లు, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు మేకల.ఉపేందర్, తాటి. రమేష్, దళిత హక్కుల నాయకులు అంతడపుల కృష్ణ, సిపిఐ నాయకులు ఎండీ. అయూబ్ ఖాన్ తదితరులు నివాళులర్పించారు.

# ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ యూనియన్ ఖమ్మం నూతన కార్యవర్గం ఎన్నిక

## యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా

## దార్ల మల్లిబాబు,ఎస్.కె ఖాసిం ఎన్నిక

ఖమ్మం ఆగస్ట్ 14, ప్రభాత వార్త :

ఖమ్మం ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ యూనియన్ నూతన కమిటీ శుక్రవారం ఎన్నిక అయ్యింది.కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వి.7 న్యూస్ ఛానల్ వేదికగా ఈ.సి.మెంబర్ గింజపల్లి శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఖమ్మం వన్ టౌన్ సిఐ టీ కరుణాకర్ ను మర్యాద పూర్వకంగా వారిని కలిసి వారిని శాలువా తో సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో దార్ల మల్లిబాబు ( యూనియన్ ప్రెసిడెంట్ )ఎస్కె కాసిం ( యూనియన్ సెక్రెటరీ )నరసింహారావు గ ( వైస్ ప్రెసిడెంట్ )మహమ్మద్ అలీ ( జాయింట్ సెక్రెటరీ )పెండ్యాల నాగేశ్వరరావు ( కోశాధికారి )పిన్నోజు రమేష్ ( గౌరవ అధ్యక్షులు )మీర్జా ఇక్బాల్ ( గౌరవ అధ్యక్షులు )నీలకంటేశ్వర రావు ( గౌరవ సలహాదారులు )కోటేశ్వరావు ( గౌరవ సలహాదారులు ) తదితరులు పాల్గొన్నారు





# బి.జె.పి. విధానాలను యావత్ దేశ వాసులు ఖండించాలి

## డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, ఆగష్టు 14 ప్రభాతవార్త:

కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను దేశ ప్రజలు ఖండించాలని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పై బి.జె.పి. మతోన్మాద శక్తులు చేసిన దళిత వివక్షను నిరసిస్తూ ఎ.ఐ.సి.సి, పి.సి.సి. ల పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో భారీ నిరసనా ర్యాలీ, సత్యాగ్రహ దీక్ష, రైల్వే స్టేషన్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల, జాతీయ కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తున్న బి.జె.పి. ప్రభుత్వం పతనం తప్పదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బి.జె.పి. ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం అని కొత్వాల హెచ్చరించారు. వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిదేవుడు వినాయకుని ఆశీస్సులే సకలమానవాళికి శ్రీరామ రక్ష

## డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, ఆగష్టు 14 ప్రభాతవార్త:

ఆదిదేవుడు వినాయకుని ఆశీస్సులే సకలమానవాళికి శ్రీరామ రక్ష, అని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సెప్టెంబర్ నెలలో జరిగే గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పాత పాల్వంచ గడియకట్ట లో గడియకట్ట(జిడికె) యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే నిర్మాణ పనుల్లో భాగంగా శుక్రవారం కర్రపూజ నిర్వహించారు. ప్రముఖ పూజారి కందాళ ఆనంద కుమారా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో కొత్వాల తో పాటు పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యం వినాయకుణ్ణి ప్రథమంగా పూజించాలని, తద్వారా విఘ్నాలు తొలగుతాయన్నారు. పూజల ద్వారా వినాయకుని ఆశీస్సులు అందరికీ లభిస్తాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కె.టి.పి.ఎస్ ఎ.డి.ఇ. చంద్రరేఖ, ఉత్సవాల నిర్వాహకులు బర్ల అన్వేష్, బట్టు సాగర్, బండ్ల ప్రశాంత్, మండిగ రమేష్, బూతం జగన్, కొండపెల్లి నాగరాజు, పిల్లల బాలాజీ, బండ్ల నీరజ్, వెంకీ, లాలు, నందు, గణేష్, వినయ్, మణి, సాయి, బన్ను, పవన్, వసంత్, కిరణ్, అభిలాష్, సురేష్, నరేష్, శ్రీకాంత్, గ్రామ పెద్దలు, బర్ల పాపారావు ముత్యాల కోటేశ్వరరావు, మసనం శరత్, కిరణ్, మల్లేష్, కిలారి సుజాత, బూసి శ్రీను,బొందిల బాలు, తదితరులు పాల్గొన్నారు.




# ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో తెలంగాణ పోలీసుల 'టాప్' పెర్ఫార్మెన్స్

## దేశంలోనే నంబర్-1గా తెలంగాణ..

## మహబూబాబాద్ సీఐ కే. నరేష్‌కు ప్రత్యేక గుర్తింపు

కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 14 ప్రభాతవార్త:



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పోర్టల్స్‌లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానాన్ని సాధించింది. ఎంఆర్ఎం, జిఆర్ఎం, సమన్వయ, సహయోగ్ వంటి కీలక పోర్టల్స్‌లో తెలంగాణ పోలీసులు చూపిన చురుకుదనం, సమర్థతకు ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. ఈ విజయానికి సంబంధించి హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో టీజీసిఎస్బి డీజీపీ శిఖా గోయల్ సమక్షంలో మహబూబాబాద్ జిల్లా టీజీసిఎస్బి ఆఫీసర్, సీఐ కే. నరేష్‌కు డీజీపీ చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసా పత్రం అందజేశారు.

**ఎంఆర్ఎం లో మహబూబాబాద్ జిల్లా నంబర్-1**

కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఎంఆర్ఎం (మనీ రెస్టోరేషన్ మోడెల్) కేటగిరీలో మహబూబాబాద్ జిల్లా దేశంలోనే మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటింది. బాధితుల డబ్బును తిరిగి రికవరీ చేసి వారికి అందించడంలో అధికారులు చూపిన చొరవ, వేగవంతమైన చర్యలకు ఈ గుర్తింపు లభించింది.

**సీఐ నరేష్‌కు ప్రశంసలు**

మహబూబాబాద్ జిల్లాలో ఎంహెచ్ఏ పోర్టల్స్ పనితీరు మెరుగుపడటంలో సీఐ కే. నరేష్ కృషి కీలకంగా నిలిచింది. సమన్వయంతో పనిచేస్తూ పోర్టల్ సంబంధిత కేసుల పరిష్కారంలో చూపిన ప్రత్యేక చొరవకు గుర్తింపుగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ అవార్డు కార్యక్రమంలో టీజీసిఎస్బి డీజీపీ శిఖా గోయల్ ప్రముఖ సినీ నటుడు హీరో నాగార్జున తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ పోలీసులకు దేశస్థాయిలో లభించిన ఈ గుర్తింపు రాష్ట్ర పోలీసు శాఖ పనితీరుకు మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిగా నిలిచింది.

# వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు హర్షం వ్యక్తం చేసిన రజాక్

రుద్రంపూర్, ఆగష్టు 14 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ ను పరిశీలించి గతంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా రిప్రెజెంటేషన్ మెమొరాండం ఇవ్వడం జరిగింది. అందుగ్గాను వాకింగ్ ట్రాక్ సాంక్షన్ అయిన సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్ వెంకటరమణ, గ్రౌండ్ కు సహకరించిన అధికారులకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ధన్యవాదాలు తెలియజేశారు. రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్ తో పాటు, మిగతా సదుపాయాలు ముఖ్యంగా రన్నింగ్ ట్రాక్, మరియు వెహికల్స్ పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేయాలని, ఆటలు వీక్షించడానికి గ్యాలరీలు ఏర్పాటు చేయాలని, గతంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా కోరడం జరిగింది.



# స్వయం సహాయక సంఘాల ఎన్‌పీఏ రుణ ఖాతాలను తగ్గించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన

**కొత్తగూడెం, ఆగష్టు 14 ప్రభాతవార్త:**

ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు, బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన బ్యాంకు రుణాలు, రుణ బకాయిలు, ఎన్‌పీఏ ఖాతాలపై మండలాలు, సంఘాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వై.ఎన్. రెడ్డి జిల్లాలోని అన్ని బ్యాంకు శాఖల్లో స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన బ్యాంకు రుణాల ఎన్‌పీఏ ఖాతాల వివరాలను సమీక్షి ంచారు. మండలాల వారీగా, సంఘాల వారీగా ఎన్‌పీఏ పరిస్థితిని పరిశీలించి, ఎన్‌పీఏను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఏపీఎంలు, బ్యాంకు శాఖల నిర్వాహకులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ, ఏపీఎంలు, బ్యాంకు




శాఖల నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి స్వయం సహాయక సంఘాల ఎన్‌పీఏను తగ్గించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలాలు, సంఘాల వారీగా రుణ ఖాతాలను పరిశీలించి, బకాయిల వసూళ్లకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి ఎన్‌పీఏను పూర్తిస్థాయిలో తగ్గించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించేలా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని, రుణాల చెల్లింపులను నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. రుణ బకాయిలు ఉన్న సంఘాలను గుర్తించి, ఆయా సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడి రుణాల చెల్లింపునకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. అవసరమైన చోట బ్యాంకర్లు, ఏపీఎంలు కలిసి సంఘాల సభ్యులకు రుణ చెల్లింపుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడంలో బ్యాంకు రుణాల సకాలంలో చెల్లింపు కీలకమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సంఘాలు రుణాలను సక్రమంగా వినియోగించుకొని, నిర్ణీత కాల వ్యవధిలో వాయిదాలను చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎన్‌పీఏ తగ్గింపుతో పాటు భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు సులభంగా అందేలా నమ్మకాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. బ్యాంకర్లు, స్వయం సహాయక సంఘాల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, ప్రతి మండలంలో ఎన్‌పీఏ తగ్గింపుపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం రామిరెడ్డి, పీఎం (బీఎల్) వీరమల్లు, పీఈ (బీఎల్) వెంకట్, అదనపు డీఆర్‌డీఓ నీలేష్, డీపీఎంలు, ఏపీఎం (బీఎల్), అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు ఆదర్శనీయం

**పాల్వంచ, ఆగస్టు 14, ప్రభాత వార్త:**

సమాజ సేవలో నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను యువత ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పాల్వంచ ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమరాజు దొర పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ పట్టణంలోని వనమా కాలనీలో నేతాజీ యువజన సంఘం 34వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. జె. కె. అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సోమరాజు దొర, సంఘం సభ్యులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఎస్. జె. కె. అహ్మద్‌ను నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ సోమరాజు దొర మాట్లాడుతూ, గత 33 ఏళ్లుగా ఎస్. జె. కె. అహ్మద్ నేతృత్వంలో నేతాజీ



యువజన సంఘం నిరుపేదలు, బాధితులు, నిస్సహాయులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో పేదలు, నిరాశ్రయులకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. "మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష్యంతో ఎటువంటి స్వార్థం లేకుండా సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నేతాజీ యువజన సంఘంతో తనకు ఎంతోకాలంగా అనుబంధం ఉందని, సంఘం నిర్వహించే ప్రతి సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంటుందని తెలిపారు. తాను కూడా నేతాజీ యువజన సంఘం కుటుంబ సభ్యుడినేనని పేర్కొంటూ, సమాజ సేవలో భాగస్వామిని చేస్తున్న సంఘం అధ్యక్షుడు ఎస్. జె. కె. అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ కాల్వ దేవదాసు, సీనియర్ వైద్యులు డాక్టర్ నామ బుచ్చయ్య, పాల్వంచ కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, జనతా ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ సయ్యద్ అక్బర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుడగం నాగేశ్వరరావు, సమగ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్, టీ. యు. ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మంజూర్, జమే మసీదు కమిటీ జాయింట్ సెక్రటరీ ఎస్. కె. అక్బర్, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, టీ. వి. పి. ఎస్ పాల్వంచ మండల అధ్యక్షుడు ఎస్. ఏ. నయీమ్, రిటైర్డ్ సీఐ జారే బిక్షం, చిమ్మి నాయుడు, సక్రు, బాబర్, ఓం ప్రకాష్, అచ్చయ్య నాయక్, లక్ష్మీ ్మ నాయుడు, సయ్యద్ నూర్జహాన్ పర్వీన్, టి. వరలక్ష్మి ్మ, టి. రాణి, కె. జీవమ్మ, మదీనా, సక్కుబాయి, భానుమతి, సృజన పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 14:**

కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా మండల కేంద్రంలో తిరంగా యాత్రను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, జిల్లా అధ్యక్షులు నరుకుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ కూడా



దేశ సమైక్యతను కాపాడాలని, అందరిలోనూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల ఆశయసిద్ధి కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, చింతనిప్పు రామారావు, బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా రమేష్, సిరిపురపు ప్రసాద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సిరిపరపు పుల్లారావు, గోపాలరావు, భూక్యా రాంబాబు, భూక్యా చరణ్, బాబూలాల్, కిరణ్, నాయకులు, రైతులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సఫాయి బస్తీ యూపిహెచ్సిని సందర్శించిన డిఎమ్హెచ్ఓ

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 14 ప్రభాతవార్త:**



డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సఫాయి బస్తీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు నిర్వహిస్తున్న ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం అమలును పరిశీలించారు. బస్తీలో నీటి నిల్వలు, పరిసరాల పరిశుభ్రత, దోమల వృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను పరిశీలించి, ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, దోమల నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజల భాగస్వామ్యంతో దోమల పెరుగుదలను నియంత్రించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది నిరంతరం పర్యటిస్తూ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను పర్యవేక్షి ంచాలని సూచించారు. సాధారణ కాన్పులను పెంచాలని, ఈడిడి ప్రకారం గర్భిణీ స్త్రీలను హాస్పిటల్లో కాన్పు అయ్యే విధంగా ప్రోత్సహించాలని వారిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని ఐ రిస్క్ గర్భిణీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎన్సిడి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు దాటిన అందరికీ స్క్రీనింగ్ నిర్వహించాలని బిపి, షుగర్, వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా నెల నెల మందులు అందించవలెనని తెలియజేశారు. యూపిహెచ్సి సఫాయి బస్తీ సిబ్బంది శ్రీనివాస్, జగదీష్ , శారద విజయలక్ష్మి ్మ, సంగీత, సుమంత్ పావని, ఆరోగ్య సిబ్బంది,

# రక్తదాతలు నిజమైన హీరోలు

## రక్తదానం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడవచ్చు

**కొత్తగూడెం కార్పొరేషన్, ఆగష్టు 14 ప్రభాతవార్త:**

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే రక్తదాతలు నిజమైన హీరోలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో లీగల్ సర్వీసెస్ అథారిటీ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ... ఒక వ్యక్తి ఇచ్చే రక్తం మరొక వ్యక్తికి ప్రాణదానం చేయగలదని అన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం, అత్యవసర వైద్య పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందుబాటులో లేకపోతే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు మరియు తీవ్రమైన రక్తస్రావం జరిగే సందర్భాల్లో తక్షణమే రక్తం అవసరమవుతుందని, అలాంటి సమయంలో రక్తదాతలు ముందుకు రావడం ఎంతో కీలకమని తెలిపారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని, ఒక మనిషి నుంచి మరొక మనిషికి రక్తదానం ద్వారానే రక్తాన్ని అందించగలమని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విలువైన సేవ చేయవచ్చని, యువత రక్తదానంపై అవగాహన పెంచుకొని స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని డీఎంహెచ్ఓ పిలుపునిచ్చారు. "రక్తదానం చేయండి – ప్రాణాలను కాపాడండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్, డాక్టర్ సీతారాం, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ సురేందర్ , వైద్య సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

